# పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్చానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :10 సంచిక: 05 హైదరాబాద్ 2010 సెప్టెంబరు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** వార్షిక సభ్యత్వం : రూ.100/-



# న్యూ ఢిల్లీలో ప్రేమిక సహవాస్

## 2010 డిశంబరు 1,2,3, తేదీలలో

ఢిల్లీలో మెహెర్‌బాబా 1952 డిశంబర్ 1,2,3 తేదీలలో ప్రజా దర్శనం ఇచ్చారు. ఆనాడు ఎందరో మెహెర్‌బాబాను దర్శించుకుని ఆయన్నుండి ప్రసాదం అందుకున్నారు. ఆ పుణ్య దినాలను పురస్కరించుకుని ప్రతి ఏటా మూడ్రోజులపాటు మెహెర్ ప్రేమిక సహవాస్‌ను న్యూఢిల్లీ బాబా సెంటర్‌వారు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ఏడాది కూడా డిశంబరు 1,2,3 తేదీలలో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా సెంటర్ కార్యదర్శి శ్రీ మనోజ్ సేథీ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ మనోజ్ సేథీ, 09810123853, ఫ్యాక్స్-011-43169001,

**ఇ-మెయిల్**.. **secretary@ambdelhicentre.com**
**amb@abgroups.in**

**website**: www. meherBabaTheAvater.org. సంప్రదించవల్సింది.

**Postal Address: C/o 50 A, Tughlakabad, Institutional area, Near Batra Hospital, M.B.Road, New Delhi- 110062** ❀

## హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే శ్రీ **యన్. మహేశ్వర్‌రావు -040-27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

## ముటుకూరు సెంటర్

## నూతన భవన ప్రారంభోత్సవం

ముటుకూరు సెంటర్ నూతన భవన ప్రారంభోత్సవం 2010 అక్టోబరు 14, ఉదయం 11 గంటలకు బాబా ప్రేమికులు శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి ప్రారంభిస్తారని కార్యనిర్వాహకులు శ్రీ యాగంటి వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు.





## బాబా సందేశం

ప్రేమ మార్గాన సాధించలేనిది లేదు.

ప్రేమ త్యాగానికి ప్రతీక

There is nothing that love cannot achieve,
and there is nothing that love cannot sacrifice.

**-మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | కేశవ్ నారాయణ నిగం | 6-14 |
| 3. | జీవిత గమ్యం | 15 |
| 4. | శ్రీ ఇవటూరి మల్లిఖార్జునరావు | 16 |
| 5. | కంటి ఆపరేషన్లు | 17 |
| 6. | సాధకునికి సూచన | 18-19 |
| 7. | లార్డ్ మెహెర్ | 20-27 |
| 5 | డాన్ ఇ స్టీవెన్స్ | 29 |
| 6. | మా మాటలు | 30-31 |
| 7. | భాగ్యనగరంలో సహవాస్ | 32-33 |
| 8. | బాటసారులు | 36-37 |
| 9. | జీవిత సభ్యులు | 38 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మిర్యాలగూడ వార్షిక సహవాస్

అవతార్ మెహెర్‌బాబా సెంటర్, మిర్యాలగూడలో 7.10.2010న ఉదయం 9 గంటల నుండి 1.30 ని॥ వరకు ఆంధ్రా సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా శ్రీ గోపగాని నర్సయ్య, (9246866768, 9246866769) ఒక ప్రకటనలో కోరారు.

శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ ప్రసాద రాజు, శ్రీ నోరి హనుమంతరావు తదితరులు బాబా ప్రవచనాలపై ప్రసంగిస్తారని శ్రీ గోపగాని పేర్కొన్నారు.

# వారణాశిలో నవజీవన్ పాదయాత్ర సహవాస్

## 2010 నవంబరు 14, 15

బెనారస్‌లో పవిత్ర గంగా నదీ తీరాన గల వారణాసిలో మెహెర్‌బాబా నవజీవనంలో భాగంగా తన మండలి వారితో పర్యటించిన విషయం పాఠకులకు తెలుసు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారణాశిలో రెండ్రోజుల ప్రేమిక సహవాస్ నవజీవన్ పాదత్ర - సహవాస్ ఏర్పాటు చేసినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు.

ఆసక్తిగల వారు తమ వివరాలను శ్రీ కె.కె. శ్రీవాత్సవ (094151-90065) లేదా శ్రీ మెహెర్ శర్మ (094107- 05900) సంప్రదించగలరు.

# ఖోజాగూడాలో బాబా సహవాస్

## 2010 అక్టోబరు 17న ఉ॥10 నుండి మ॥12 వరకు

హైదరాబాద్‌లోని ఖోజాగూడా ప్రాంతంలో మెహెర్‌బాబా 'మనోనాశ్' కార్యక్రమాన్ని 1951 అక్టోబరు 15 నుండి 20 దాకా సుమారు వారం రోజులపాటు నిర్వహించారు.

ఆ సందర్భాన్ని పురస్కరించుకుని 2010 అక్టోబరు 17న ఖోజాగూడాలో మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ ఉ॥10 నుండి మ॥12 వరకు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ రాజేంద్రమెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందుకోసం కోఠి బాబా సెంటర్ నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం ఉ॥ 8.30 ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇదొక అరుదైన అవకాశం - సద్వినియోగ పరచుకోగలరు.





సంపాదకీయం

# ప్రేమిక సహవాస్‌లు

తెలుగునాట ప్రత్యేకంగా ప్రతి నెలా ఏదో ఒక పట్టణంలో మెహెర్‌బాబా ప్రేమికుల సహవాస్ కార్యక్రమాలు ఎంతో వేడుకగా, ఘనంగా నిర్వహిస్తున్నారు. నిర్వాహక కార్యకర్తలు ముందుస్తు కార్యక్రమ ప్రణాళికలతో ఎంతో పకడ్బందీగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత రెండు మూడు మాసాలు వెనక్కి తిరిగి చూస్తే- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కొవ్వూరు - మెహెరస్థాన్‌లలో అతిపెద్ద ప్రేమిక సహవాస్‌లు నిర్వహించారు. అలాగే సెప్టెబరు-అక్టోబరు-నవంబరు మాసాల్లోనూ పెద్ద ఎత్తున సహవాస్ కార్యక్రమాలకు తగిన కార్యాచరణ ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశారు. సెప్టెంబరు 11, 12 తేదీలలో హైదరాబాద్‌లోని కోఠి, జూబ్లి సెంటర్‌లలో శ్రీ ఎల్.బి.థాడే వారి సోదరులు, కుటుంబసభ్యులు, శ్రీ అన్నా ఖండాలే, తమ వాక్పటిమతో, శ్రీ మాణిక్ ఉబాలే, నాగపూర్ బృందం, తమ గాత్ర మాధుర్యంతో హైదరాబాద్‌లోని బాబా ప్రేమికులను ఓలలాడించారు. వీరికి నూతన స్ఫూర్తిని కలిగించారు. స్థానిక బాబా ప్రేమికులకు ఎంతగానో ప్రోత్సహించినట్లైంది. శ్రీ థాడే, ఖండాలేలు అవతారుని ప్రేమ సందేశాలను చాలా చక్కగా వివరించారు.

శ్రీ మాణిక్ ఉబాలే కవ్వాలీలు- గజల్సు ఆలాపించారు.

బాబావారి దైవీ ప్రేమ సిద్దాంతాన్ని పలువురికి అందజేయడంలో ప్రతి బాబా ప్రేమికుడూ బాబావారి కేంద్రంగా ఉండాలని మెహెర్‌బాబా పలుమార్లు పిలుపు ఇచ్చారు.

ప్రేమిక సహవాస్‌ల ఏర్పాటు మెహెరునికి ఎంతో ఇష్టం. ఐతే, ఈ సహవాస్‌ల గురించి బాబావారిచ్చిన సందేశాన్ని బాబా ప్రేమికులందరూ నిరంతరం జ్ఞప్తికుంచుకోవాలి.

**Gatherings and meetings in My name should be a channel for the expression of My love; to give them any other importance is to minunderstand My cause.**

**ఈ ప్రేమిక సహవాస్‌లు- సమావేశాలు నా ప్రేమను వెదజల్లే చక్కని మాధ్యమం కావాలి.**

**ఆ సమావేశాలకు మరే విధమైన ప్రాధ్యాన్యత ఇచ్చినా, ఆ వ్యయ ప్రయాసలన్నీ వృధా అని బాబా హెచ్చరించారు.**

బాబా వారిచ్చిన ఈ హెచ్చరిక మనందరికీ నిత్య స్మరణీయం కావాలి!!

(గత సంచిక తరువాయి) స్వీయ చరిత్ర – ధారావాహికం

# మెహెర్‌బాబాతో నా జీవిత యాత్ర
# (My Life story with Meher Baba)


Keshavu Narayan Nigam (1909-1987)

– కేశవ్ నారాయణ్ నిగం

హమీర్‌పూర్ (ఉ.ప్ర)

1937 జూలైలో BA, LLB పూర్తి చేశాక నేను హమీర్‌పూర్‌కు చేరాను. ప్లీడర్‌గా అలహాబాద్ కోర్టులో నమోదు చేయించుకున్నాను. మొదట్లో ఓ ఆరు నెలలు ఓ సీనియర్ న్యాయవాది దగ్గర పనిచేశాను. ఆ తర్వాత సొంత ప్రాక్టీసు ప్రారంభించాను.

స్కూల్లో చదువుకునే రోజుల్నుంచీ నాకు మహాత్మా గాంధీజీ ఆదర్శంగా వుండేవారు. ఆయన సిద్ధాంతాల ప్రకారం నిత్య జీవితంలో నడుచుకోవాలన్నది నా ఆశయం. న్యాయవాదిగా అలాగే ప్రాక్టీసు ప్రారంభించాను. క్రమేణా మంచి వకీలుగా నాలుగు డబ్బులు రాసాగాయి. కుటుంబం హాయిగా కొనసాగింది. ఐతే, ఆ రోజుల్లో స్వాతంత్ర్య సమర ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఆ ఉద్యమంలో నేనూ పాలుపంచుకున్నాను. సత్యాగ్రహం నిర్వహించినందుకు గాను 1941 ఏప్రిల్ – ఆగస్టులలో నన్ను జైల్లో నిర్బంధించారు. అదేమాదిరిగా 1943 జనవరి – మే నెలలో మరో మారు జైలుకు పంపారు. పేదల పక్షపాతిగా వ్యవహరించి రాజకీయాలలో పాల్గొంటున్నందుకు న్యాయవాదిగా, సమాజంలో నాకంటూ ఓ గుర్తింపు, మంచి పేరు ప్రఖ్యాతులూ లభించాయి.

శ్రీకృష్ణుడిని నా గురువుగా, భగవంతునిగా, నా సర్వస్వంగా ఆరాధించేవాడ్ని. భగవద్గీతను నిత్యం పఠించేవాడిని. ఐతే నా ఈ రాజకీయ కార్యక్రమాలలో పడి, పని ఒత్తిడిలో సంధ్యావందనం, భగవద్గీత పఠనం– భగవధ్యానం తెరమరుగయి పోయాయని భాధపడుతుండేవాడిని.

ఇదిలా ఉండగా, 1942లో తొలిసారిగా అవతార్ మెహెర్‌బాబా పేరు నేను విన్నాను.





1948లో బాబా పరిధిలోకి రాగల్గాను. నేను 1942లో తొలిసారిగా బాబా గురించి విన్నాను. అదీ ఎవరి ద్వారా అంటే– ఆ రోజుల్లో **"బాబా దాస్"** అనే పేరు గల వ్యక్తి బాబా నామాన్ని పలువురికి పరిచయం చేస్తూ అనేక చోట్ల తిరుగుతుండేవారు. ఆతను మెహెర్‌బాబా ఫోటోలు, సాహిత్యం నాకిచ్చాడు.

నేను శ్రీ కృష్ణుడ్ని ఆరాధిస్తాను కాబట్టి ఆ కృష్ణ భగవానుడే మెహెర్‌బాబాగా వచ్చిన భగవంతుడని చెప్పాడు.

ఆతని మాటలు నేను ఖాతరు చేయలేదు. సరికదా, ఆతను ఇచ్చిన బాబా ఫోటోలు– బాబా సాహిత్యాన్ని నడిరోడ్డుపైకి గిరవాటేశాను. ఎందరో వాటిని త్రొక్కుకుంటూ వెళ్ళారో అని నేనిప్పుడు బాధపడుతుంటాను. ఆ తర్వాతర్వాత కూడా బాబా ఫోటోలు, సర్క్యులర్‌లు నాకు అహ్మద్‌నగర్ నుంచి పోస్టులో వచ్చాయి. అదెలాగా అంటే– అందుకు కూడా ఈ బాబా దాసే ప్రధాన కారణం అనాలి. ఈతను నా పోస్టలు అడ్రస్సుని అహ్మద్‌నగర్‌లో బాబావారి ఆఫీసులో నమోదు చేశాడు. ఆ రోజుల్లో అహ్మద్‌నగర్ పోస్టలు సీలు చూడగానే ఆ పోస్టలు కవర్‌ని చెత్తబుట్టలో పారేసేవాడిని. కవరు చింపి చదివే ప్రయత్నం కూడా చేసేవాడిని కాదు. ఆ రోజుల్లో స్థానికంగా రాజకీయరంగంలో, అలాగే నా న్యాయవాద వృత్తిలో చాలా బిజీగా వుండేవాడిని. సమాజంలో మంచి పేరున్న వాడిగా వున్నాను.

ఇదిలావుండగా, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్నందుకుగాను 1943 జనవరి 10న హమీర్‌పూర్ జైల్లో సెక్యూరిటీ ప్రిజనర్‌గా నన్ను నిర్బంధించారు. 1943 మే 31 దాకా జైలు శిక్ష అనుభవించాను. ఈ సమయంలో మా జిల్లావాసి, సీనియర్ రాజకీయ నాయకుడు, స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ, జైలు శిక్ష అనుభవించవల్సి ఊరి నుండి పారిపోయి, అజ్ఞాతంలో తిరుగుతున్న శ్రీ శ్రీపతి సాహి రావత్ కూడా మాతో పాటు జైలులో వున్నారు.

శ్రీ రావత్ 1942 ఆగస్టు నుండి జైలు శిక్ష తప్పించుకుంటూ అజ్ఞాతంలో వున్నారు. ఇలా అజ్ఞాతంలో తిరుగుతూ ఆయన మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా దర్శనం చేసుకున్నారు. ఆయన దర్శన కార్యక్రమం అయిపోయాక – శ్రీపతి రావత్‌ను తక్షణం హమీర్‌పూర్ వెళ్ళి జిల్లా జైలు అధికారులకు లొంగి పొమ్మనమని మెహెర్‌బాబానే ఆదేశించారు. ఆ మాదిరిగా మేమిద్దరం హమీర్‌పూర్ జిల్లా జైలులో కలుసుకున్నాం.

శ్రీపతి రావత్ బాబా దర్శనం చేసుకుని. హమీర్ పూర్‌కు తిరిగివచ్చాక అవతారుని పట్ల ప్రగాఢ నమ్మకంతో వున్నారు. మెహెర్‌బాబా మానవ రూపధారియైన భగవంతుడు– అని గట్టి నమ్మకంతో ఆయన వున్నాడు. ఆ మాటనే నాకూ చెప్పాడు. నేనయితే

మెహెర్‌బాబా అవతారుడు కాదనే గట్టి నమ్మకంతో వున్నానన్నాను.

మెహెర్‌బాబా భగవంతుడు ఎలా అవుతాడని శ్రీపతి రావత్ తో వాదించాను. శ్రీకృష్ణుడు మాత్రమే భగవంతుడు. మహాత్మాగాంధీ అవతార పురుషుడు. ఇది నా ప్రగాఢ విశ్వాసం. ఈ మాటల్నే శ్రీపతి రావత్‌తో పలుమార్లు చెప్పాను.

ఆ దరిమలా 1943 మే 31న జైలు నుండి మేం విడుదలయ్యాం. రాజకీయంగా, న్యాయవాదిగా ఎంత బిజీగా వున్న, మనస్సులో ఏదో వెలితి వుండింది. ఈ సమాజంలో రాజకీయ రంగంలో సత్య నిష్ఠ కరైపోతున్నాయని, ఈ రంగంలో నేను తగనన్న భావం నాలో నానాటికి పెరిగనారంభించింది.

## నా తొలి అడుగు 1948

అది 1948వ సంవత్సరం. నేనెప్పటికీ మరచిపోలేని సంవత్సరమిది. ఎందుకంటే, అప్పటికి మెహెర్‌బాబాను నేను దర్శించుకోలేదు. ఐనా కూడా నాకు తెలియకుండానే- నేనాయనకు దగ్గరయ్యాననిపిస్తుంది.

అదెలాగంటారా? చదవండి మరి!!

మెహెర్‌బాబా భక్తులందరికీ పరిచయమున్న **పరమేశ్వరీ దయాళ్ నిగం**- ఈయన్నే **'పుకార్'** అని క్లుప్తంగా పిలుస్తారు. ఈయన నాకు అత్యంత సన్నిహిత స్నేహితుడు. హమీర్‌పూర్ జిల్లాలో పుకార్‌జీ గొప్ప కమ్యూనిష్టు పార్టీ నాయకుడిగా ప్రఖ్యాతి. నేనేమో మహాత్మా గాంధీజీ అనుచరుడిని. నూరు శాతం కాంగ్రెస్ వాదిని. మేమిద్దం రాజకీయంగా భిన్న ధృవాలమైనా- స్నేహంలో మా మనస్సులు కలిసాయి. మేమిద్దరం సంయుక్తంగా ఒక రాజకీయ వారపత్రిక **'పుకార్'** అనే పత్రిక సంపాదకత్వ బాధ్యతను చాలా కాలం నిర్వహించాం.

నా నిజాయితీ, ముక్కుసూటిదనంవల్లనో ఏమో నాకు రాజకీయాలంటే ఆనాడే ఏవగింపు కల్గింది. నాకు స్థానిక కాంగ్రెస్ వర్గీయులతో తెగతెంపులు చేసుకోవాలనీ పార్టీ పనులకు దూరంగా ఉండాలనీ అనుకుంటున్నాను. ఈ సమయంలోనే పుకార్ పత్రికతోనూ, 'పుకార్' - పరమేశ్వరీ దయాళ్ నిగంతోనూ అభిప్రాయ బేధాలు వచ్చాయి. దాంతో ఆ పత్రికతో కూడా దూరంగా వుండాలని స్థిర నిర్ణయానికి వచ్చాను.

1948 - ఏప్రిల్ - మే నెలలలో హమీర్‌పూర్ జిల్లా బోర్డు ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంపై జిల్లా బోర్డు మెంబరుగా నన్ను పోటీచేయమని పూకార్‌జీ బలవంతం చేశారు. ఆ మాదిరిగా బోర్డు ఎన్నికల్లో ఏకగ్రీవంగా, ఎలాంటి పోటీ లేకుండా నేను గెలిచినట్లు ప్రకటించారు. నా పేరు ప్రఖ్యాతులు హమీర్‌పూర్ జిల్లా అంతటా బాగా వ్యాపించాయి. ప్రజల మెచ్చుకోలు అధికమయింది.



ఇది సహజంగానే చాలామందితో పాటు పూకార్‌కి కూడా గిట్టలేదు. ఇదిలావుండగా 1948 మే 11న అహ్మద్‌నగర్‌లోని మెహెర్‌బాబా వారి ఆఫీసు నుంచి పోస్టులో ఒక సర్క్యులర్ ( 1948 మే 4) నాకు అందింది.

అప్పటి దాకా మెహెర్‌బాబా బాబా నుండి ఎలాంటి సర్క్యులర్‌లు, పోస్టలు బట్వాడాలు వచ్చినా, వాటిని చూడకుండానే చింపిపారేసేవాడిని.

కానీ, ఈ దఫా నేను అలా చేయలేదు. ఆ పోస్టలు కవరును చింపి, అందులోని అంశాలన్నీ ఆసాంతం చదివాను.

నాకెందుకో ఆ మెహెర్‌బాబా సర్క్యులర్ ఆసక్తి కలిగించింది. ఆ సర్క్యులర్‌లోని అంశాలను ఆచరించాలనీ అనిపించింది. ఇంతకీ సర్క్యులర్‌లో ఏముందనుకున్నారు. !!

అందులో బాబావారి ఐదు ఆదేశాలు వున్నాయి. ఆ ఆదేశాలను **1948 జూన్ 21 నుండి జూలై 20** దాకా బాబా ప్రేమికులు, భక్తులు- ఇతరులు ఇష్టమైనవారు ఎవరైనా పాటించవచ్చున్నారు.

ఆ ఐదు ఆదేశాలలో ఐదవ ఆదేశం నన్ను ఎంతగానో ఆకర్షించింది.

ఆ ఐదవ ఆజ్ఞ ఇలా వుంది.

1. పైన పేర్కొన్న 30 రోజుల్లో , ఎవరి నుండీ డబ్బులు ముట్టరాదు.
   కనీసం డబ్బుని జేబులో కూడా పెట్టుకోరాదు.
2. పర స్త్రీలను తాకరాదు.
   ఐతే 7 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు మినహాయింపు.
3. సరదాగా కూడా ఎవరినీ కొట్ట రాదు
4. ఎంత కవ్వించినా ఎవ్వరినీ ధూషించ రాదు.

ఈ ఐదవ ఆజ్ఞ నాలాంటి వారి కోసం మెహెర్‌బాబా ఇచ్చారా? అనుకున్నాను. మెహెర్‌బాబా - సాక్షాత్తూ భగవంతుడో ? కాదో ? నాకు అవసరం లేదు. ఆయన అందరూ చెబుతున్నట్లు అవతారపురుషుడో - కాదో - కూడా నాకనవసరం అనుకున్నాను.

ఆయన ఏమయితేనేమి - అవతార పురుషుడు- అయినా కాకున్నా- మెహెర్‌బాబా ఇచ్చిన ఈ ఆదేశాలు అనుసరణీయం, ఆచరణ సాధ్యం- అంతేకాదు, తద్వారా ఈ నియామాన్ని పాటించడం ద్వారా ఎవరికైనా మంచి మేలు మాత్రం జరుగుతుందని నేను భావించాను. దాంతో బాబావారు పంపిన సర్కులర్‌తోపాటు జత చేసిన అంగీకార

పత్రాన్ని పూర్తిగా నింపి, నా స్వచ్ఛంద అంగీకారాన్ని తెలియజేస్తూ ఓ లేఖ కూడా జతపరిచి పంపాను.

నా లేఖలో "గతంలో మీరు పంపిన సర్క్యులర్‌లు - లేఖలు ఇతరత్రా అన్నింటినీ నేను ఏ మాత్రం పట్టించు కోలేదు. కానీ ప్రస్తుతం మీరు పంపిన సర్క్యులర్ తేది 4.05.1948 ని నేను చదివి, స్వస్ఫందంగా అంగీకరిస్తూ నా చేవ్రాలుతో పంపుతున్నాను. మీరు పంపిన ఆదేశాలను నేను తు.చ.తప్పక నూటికి నూరుశాతం పాటించేందుకు అంగీకరిస్తున్నట్లు తెలియజేస్తున్నాను.

ఐతే ఒక్కమాట- నా కుమార్తె వయస్సు 8 సంవత్సరాలు.

ఆ పిల్ల రాత్రిళ్ళు నా ప్రక్కనే పడుకుంటుంది.

ఆడపిల్లలను తాకరాదన్న తమరి నియమానికి మీరే ఏదో విధంగా సహాయం అందించాలని కోరుతున్నాను అని రాసి, కేశవ్‌నారాయణ్ నిగం అని చేవ్రాలుతో మెహెర్‌బాబాకు నా లేఖను- అంగీకారపత్రాన్ని అహ్మద్‌నగర్‌కు పంపాను.

ఆ సమయాన్ని **"ఆధ్యాత్మిక క్లిష్ట సమయం" అని,**

**"Period of Spiritual crisis"** ఆ సర్క్యులర్‌లో మెహెర్‌బాబా పేర్కొన్నారు.

అందుకే మెహెర్‌బాబా ఆ ఐదు ఆదేశాలు పలువురికి అందజేసి తు.చ.తప్పక ఆచరించమని కోరారు.

## అంతా మెహెరే మెహెరే రా !!

అదిగో-ఆ మాదిరిగా మెహెర్‌బాబాకు లేఖ రాశాక, మౌనంలో మెహెర్‌బాబా నాకు మహోపకారం చేశారు. నా జీవితంలో ఒక చెరగని ముద్ర వేశారు. మెహెర్‌బాబా ఆదేశాల్ని 1948 జూన్ 21 నుండి జూలై 20 దాకా పాటించాలి కదా!

1948 జూన్ 21కి సరిగ్గా ఓ నెల రోజుల ముందు ఓ విశేషం జరిగింది. ఆనాడు వింధ్య ప్రదేశ్ రాష్ట్రం క్రొత్తగా ఏర్పాటయింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (Chief Secreatary) నాకు ఒక అపాయింట్‌మెంట్ లెటర్‌ను టెలిగ్రాం ద్వారా పంపారు.

The Director of Public Information గా ఓ రాష్ట్ర స్థాయి అధికారిగా నన్ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను టెలిగ్రాం ద్వారా పంపారు.





ఆశ్చర్యం కల్గించే విషయం ఏమంటే, ఈ పోస్టు కోసం నేను ఏనాడూ ఆలోచించ లేదు.

ధరఖాస్తూ చేయలేదు.

ఎవరినీ సంప్రదించనూ లేదు.

మరి ఎలా వచ్చిందో? అది అవతారునికే ఎరుక.

ఇంతకీ సొంత వూరు వదిలి- రాష్ట్ర రాజధాని- నౌరంగాకు వెళ్ళాలా? మానుకోవాలా? అనే డోలాయమానంలో పడ్డాను. ఆ రోజుల్లో నేను న్యాయవాది వృత్తిలోనూ, అలాగే, రాజకీయ కదన రంగంలో మంచి పలుకుబడితో, మంచి ఆదాయ వనరులతో వున్నాను. అందువల్ల ఈ అధికారిక పోస్టు నాకు అంత పెద్దదిగా కనబడలేదు. అలాగని వదులుకోవాలని భావించలేక పోయాను. ఐతే, మెహెరుడు కృప మౌనంగా- నన్ను నడిపించిందని నేనిప్పుడు అనుకుంటున్నాను. కాగా, ఓ రోజున నేను వింధ్య ప్రదేశ్ రాష్ట్ర రాజధాని నౌరంగా వెళ్ళాను. అక్కడ అధికార బృందాన్ని కలిసినప్పుడు వారు నన్ను ఆ పోస్టుకు అంగీకరించేలా ఒప్పించారు.

ఆ రోజు తారీఖు చూసుకుంటే **1948 జూన్ 21.** అంటే, బాబా సర్క్యులర్ ప్రకారం ఆయన ఇచ్చిన 'ఆజ్ఞ'ను ప్రారంభించవల్సిన రోజు. 1948 జూన్ 21 నుండి నెల రోజులపాటు బాబా ఆదేశాలు అమలు పరుస్తానని, బాబాకు స్వశ్చందంగా నా లిఖిత పూర్వక ఆమోదం తెలిజేసాను కదా !!

అదే రోజున 1948 జూన్ 21న నా అపాయింట్ ఆర్డర్ కూడా నా చేతికిచ్చారు.

1948 జూలై 1న ఉద్యోగంలో పదవీ బాధ్యతలు చేపట్టాను. ఈ పదవి చేపట్టడం ద్వారా నేను రాజకీయాలకు దూరమయినట్లైంది. రాజకీయ రంగంతో, రాజకీయ నాయకులతోనూ నా బంధనాలు తెగతెంపులు చేసుకోవాలని నేననుకుంటున్నట్లుగానే- జరిగింది.

నా జీవిత గమనంలో అనూహ్యంగా వచ్చిన అనుకోని మార్పు ఇది. రాజకీయ సమాజంలో ఇమడలేనని భావిస్తున్న తరుణంలో అందివచ్చింది ఈ ప్రభుత్వ ఉన్నత అధికార పదవి. ఇది అవతార్ మెహెర్‌బాబా మౌనంగా నాకు అందించిన గొప్ప అవకాశం అని నేనిప్పుడు అనుకుంటున్నాను. ఆ మాదిరిగా 1948 జూన్ 21 నా జీవితంలో చాలా ప్రధాన మైంది. ఆనాటి నుండి క్రొత్త ఉద్యోగ వాతావరణంలో అలాగే, బాబా ఆదేశాల అమలు ప్రారంభమైనాయి.

## మౌనంలో హెచ్చరిక

నా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను తీసుకుని నౌరంగా నుండి నేరుగా హమీర్‌పూర్ వచ్చాను. ఈ విషయం తెలిసి నా భార్యా పిల్లలు ఎంతో ఆనందించారు. ఎందుకంటే హమీర్‌పూర్‌లో అడ్వకేటుగా, రాజకీయాల్లోనూ తలమునకలవుతూ క్షణం తీరిక లేకుండా, విశ్రాంతి ఎరక్కుండా పనిచేస్తుండటం వల్ల అక్కడే వుండటం నా భార్యా పిల్లలకు సుతారామం ఇష్టం లేదు. నౌరంగా వెళ్తున్నామంటే వారెంతో సంతోషించారు.

హమీర్‌పూర్‌లో నా విషయాలన్నీ సంబంధితులందరికీ అప్పజెప్పేశాను. భార్య పిల్లలను మా స్వగ్రామం - **మహేవాలో** దించి ఉద్యోగంలో జాయినయ్యాను (1948 జూలై1 ).

నౌరంగాలో ఇల్లు గట్రా బాడుగకి తీసుకున్నాక ఫ్యామిలీని మార్చాలని నిర్ణయించుకున్నాను. ఇక్కడ ఒక విషయం గమనించాలి. బాబా ఆజ్ఞను నేను పాటిస్తున్న 30 రోజులూ నా భార్యా పిల్లలు - నాకు దూరంగా, మా స్వగ్రామం మహేవాలోనే వున్నారు . దానివల్ల నా పెద్దకూతురు 8 సంవత్సరాల పాపను సయితం తాకే అవకాశం లేకుండా వుండింది. నేను బాబాను ఈ విషయంలో సహాయం కోరిన సంగతి పాఠకులకు తెలుసు కదా!! ఆ విధంగా నేను కోరినట్లు బాబా నాకు ఈ సహాయం చేశారు.

ఐతే, నేను మాత్రం బాబా వారి ఆదేశాలను తు.చ. తప్పక, నూటికి నూరు శాతం పాటిస్తానని, స్వఛ్ఛందంగా బాబాకిచ్చిన వాగ్దానాన్ని రెండు విషయాల్లో అతిక్రమించాను. ఇందుకు కారణం మరేమీ లేదు. నేను ఆయన్ని అవతారునిగా అంగీకరించ లేదు కదా !! నామ మాత్రంగా అందరికీ ఇచ్చినట్లు వాగ్దానం, నా అంగీకారం తెలిపాను. అదే ప్రధాన కారణం.

ఇంతకీ నేనేం తప్పు చేశానో చెప్తాను.

**బాబా ఆదేశాల ప్రకారం ఆ నిర్ణీత సమయంలో పర స్త్రీలను తాక రాదు.**

**డబ్బులూ ముట్ట రాదు కదా !!**

నేను ఈ విషయాలు తెలుసుండీ, గుర్తుండీ కూడా తప్పిదం చేశాను.

నేను హమీర్‌పూర్ వదిలి వెళ్తునప్పుడు మాకు తెలిసిన వాళ్ళమ్మాయి, ఆమెకు 14 సంవత్సరాలుంటాయి. ఆమె శుభప్రదంగా నా నుదిటన సాంప్రదాయ రీతిలో తిలకం దిద్దింది. నేను ఆ అమ్మాయిని నా కుడి చేత్తో ప్రేమతో, పెద్దవాడిలా, ఆప్యాయతతో ఆమె బుగ్గలు నిమిరాను.





అలాగే, హమీర్ పూర్ నుంచి నౌరంగా ఉద్యోగంలో జాయిన్ అవడానికి బస్సులో వెళ్తూ, జేబులో డబ్బులు వుంచుకున్నాను. టిక్కెట్ కోసం నా చేత్తో డబ్బులు తాకాను.

జేబులో డబ్బులు ఉంచుకోరాదని, ఆడపిల్లను తాకరాదనీ తెలుసుండీ కూడా బాగా ఎరుకతోనే చేశాను.

ఈ రెండు నియమాల అతిక్రమణ ఫలితంగా అన్నట్లు, నా కుడి అరచేయి మీద ఓ చిన్న పుండు వచ్చింది. ఎంతో సలుపు- బాధ అనుభవించాను. ఆపరేషన్ చేసి ఆ పుండును తొలగించినా, నా కుడిచేయి ఆ కంతివల్ల విపరీతంగా లావెక్కింది.

బాబా ఆదేశాలు అమలు సంపూర్ణమయ్యే రోజైన 1948 జూలై 20 నాటికి నొప్పి ఉధృతి కొంత తగ్గినట్లు అనిపించినా పూర్తి ఉపశమనం చిక్కలేదు.

1948 జూలై 9న ఆదీ కే. ఇరానీ రాసిన లేఖ నాకు 1948 జూలై 15న అందింది. ఆ లేఖ సారాంశం ఏమంటే "బాబా వారి ఆదేశాల మేరకు నేను **అవతార్** అనే పుస్తకాన్ని వి.పి.పిలో పంపుతున్నాను ఈ పుస్తకాన్ని 'జీన్ ఆడ్రిల్' - (అమెరికా) రాశారు. పుస్తకం ఖరీదు రూ.10/-. పోస్టలు చార్జీలు రూ.1/- అదనం. మొత్తం వి.పి.పి. విలువ రూ.11/-. పోస్టులో వచ్చిన ఈ పుస్తకాన్ని విడిపించు కోవల్సిందిగా బాబా వారి ఆజ్ఞ అని, మెహెర్‌బాబా వారి కార్యదర్శి మరియు శిష్యుడు - శ్రీ ఆది-కె-ఇరానీ, అహ్మద్‌నగర్ నుండి లేఖ రాశారు. ఆ లేఖలో ఇంకా ఏమన్నారు.

"The Book is being sent on the express wish of BABA.

It is unusual that a master desires, on his Own, His devotees to buy a book, and as such it has a deeper significance beyond that of reading. It has the value of a prized possession.

So the V.P.P. may be accepted. "With BABA's Blessings ........ ".

ఆదీ.కె.ఇరానీ లేఖ చదివాక- నాలో నేను నవ్వుకున్నాను. మెహెర్‌బాబా పట్ల నాకు అంతక్రితం వరకూ ఉన్న వ్యతిరేక భావం మరింత బలపడింది. ఓ చెంప- మెహెర్‌బాబా అవతారుడు, భగవంతుడు అని నమ్మపలుకుతున్నారు. మరో చెంప- పుస్తకాలను వి.పి.పి.లో పంపుతూ నాతో వ్యాపారం చేయాలనుకుంటున్నారు.

**భళిరా... భళి** అనుకున్నాను.

నేనెందుకు వి.పి.పి. తీసుకోవాలని నా మనస్సు ప్రశ్నించింది.

అదేమీ అవసరం లేదని సమాధానం చెప్పింది.

అదే క్షణంలో పదకొండు రూపాయల వి.పి.పి. తీసుకుంటే ఏం పోయిందని - లోపలి మనిషి సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు.

ఇదంతా- బాబా వారి ఆదేశాలు పాటిస్తున్న రోజుల్లో జరుగుతున్నదని పాఠకులు గమనించాలి.

ఏది ఏమైతేనేమి- ఈ మీమాంశకు తెరదించేలా- 1948 జూలై 20, అంటే బాబావారి ఆదేశాలను అమలుకు ఆఖరి తేదీ నాడు వి.పి.పి. తీసుకుంటేనే మంచిదని- నాలో నేను ఒక స్థిర నిర్ణయానికి వచ్చాను. తద్వారా బాబా ఆదేశాలను పాటించిన ఆఖరి రోజున- ఈ పుస్తకం ఒక జ్ఞాపికగా- చిరకాలం నిలుస్తుందని- నా చంచల మనస్సుకి సమాధానం చెప్పాను.

ఇదే సరైన నిర్ణయం అని మనస్సును కట్టడి చేశాను.

1948 జూలై 20న **- 'అవతార్'** పుస్తకాన్ని వి.పి.పి. పోస్టు నుంచి తీసుకున్నాను. ఆ దరిమలా అవతార్ గ్రంథాన్ని ఆసాంతం చదివాను. ఆ తర్వాత నాలోని గర్వం- అహంకారం- మెహెర్‌బాబా పట్ల అంతక్రితం వరకూ వున్న వ్యతిరేక భావం, అన్నీ పటాపంచలయ్యాయి. నాలోని అనేక ప్రశ్నలకు జవాబులు ఈ గ్రంథంలో లభించాయి. అవతారుడు, మెహెర్‌బాబా, భగవంతుడు అంటే ఒక చక్కని అవగాహన ఈ గ్రంథం చదవడం వల్ల నాకు లభించింది. ఆ తర్వాత బాబా ఆదేశాలు అమలుకు లేఖ రాయడం, ఆ తర్వాత తర్వాత జరిగిన అనేక పరిణామాలు నా కళ్ళెదుట ఒక సినిమా రీలుగా తిరిగాయి. నాకు తెలియకుండానే అవతారునికి అంకితమయ్యాను.

నేనెంతగా ఆయన్నుంచి దూరం వెళ్ళాలనుకున్నా నన్ను చేరదీసి, నాపై కరుణ చూపిన అవతారుడి ఎడల అమితమైన భక్తి, ప్రేమ నాలో అధికమయింది.

అంతక్రితం బాబావారి నుంచి వచ్చిన పోస్టలు టపాలను చదవకుండా, కనీసం కవర్‌ని చింప కుండా చెత్త బుట్ట దాఖలు చేసిన వైనం గుర్తుకు వచ్చి- నా హృదయం బాబాని క్షమించమని కూడా ఏనాడు అడగలేక పోయింది.

ఎన్నో మార్లు నా తప్పిదాన్ని క్షమించమని బాబాను స్వయంగా ఆయన సమక్షంలో అడగాలని ప్రయత్నించినా, ఎందుకో అది సాధ్య పడలేదు.

ఇదిగో ఈ గ్రంథంలో - నా స్వీయానుభవాలను రాస్తూ, నేను చేసిన తప్పిదాన్ని క్షమించమని అవతారుని పాదపద్మాల వద్ద వేడుకున్నాను. **- సశేషం**





# జీవితగమ్యం

***(శ్రీ ఎ.సి.ఎస్.చారి, విశాఖ, స్వీయ రచనల నుండి)*** ,



- ➢ శివుని ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదు అనే నానుడి వింటూ ఉంటాము.
- ➢ కర్త, కర్మ, క్రియకు చైతన్యమే ఆధారము. దానినే భగవంతుడు అని అంటాము.
- ➢మన శరీరము ఒక వాహనము. దానిని కదిలించేది చైతన్యము.
- ➢చైతన్యము లేనట్లయితే, దాని కదలిక ఉండదు, దాని ఉపయోగము ఉండదు.
- ➢చైతన్యము అంతటను, అన్నింటిలోను, అన్ని రూపములలోను ఉండి ఈ సృష్టిలో కనిపించినవి, అన్ని రకముల వాహనములను నడిపించునది కూడ అదే.
- ➢ ఈ వాహనము (శరీరము) నేననే భావన ఉంటే నీవు సంకుచితత్వము ప్రదర్శిస్తావు. స్వార్థము కూడా పెరుగుతుంది. స్వార్థము నుండి అనేక రకముల ఇక్కట్లు, ఇబ్బంది తనకే కాక ఇతరులకు కూడా కలుగచేస్తుంది.
- ➢ చైతన్యము అన్నింటిలోను, అందరిలోను ఉన్నదని భావిస్తే దానికి అనుగుణముగా అందరిని ప్రేమించుట, ఆదరించుట నిస్వార్థముగా నడుచుకొంటే నీవు వ్యాప్తి చెందుతావు.
- ➢ ఈ సృష్టి యావత్తు చైతన్య వ్యాప్తికి అవకాశము కలుగచేస్తుంది.
- ➢ చైతన్య వ్యాప్తి అనుభవములో ప్రయాణము చేసిన వారే సాధువులుగాను, మహాత్ములుగాను, రాజర్షి, బ్రహ్మర్షిలుగాను ప్రస్తుతింపబడతారు.
- ➢ చైతన్య వ్యాప్తి చెందిన ప్రయత్నంలో కొన్ని శక్తులు అనుభవములోనికి వస్తాయి. శక్తులను ఇతరులకు ఉపయోగించి వారికి అన్ని విధముల మేలు చేకూర్చి నిస్వార్థముగా ఉన్న యెడల గమ్యము చేరుటకు అవకాశము ఉంది.
- ➢ అట్టి చైతన్యము అందరిలోను అన్నింటిలోను ఉన్న దన్న భావన సర్వదా జ్ఞాపకము ఉంచుకొని కార్యక్రమములో పాలు పంచుకొనినచో అన్నియు అనుభవములోనికి వచ్చును. అదియే సృష్ట రహస్యము. ఈ విధముగా తనను తాను తెలుసుకొని భగవంతుడను అను అనుభవము పొందటమే జీవితగమ్యం. ❁

# శ్రీ ఇవటూరి చెన్న మల్లిఖార్జునరావు

**- శ్రీ టి.అక్బర్ కృష్ణ**

అవతార్ మెహెర్‌బాబా వారిచే "మల్లిక్" అని ప్రేమతో పిలువబడిన శ్రీ ఇవటూరి చెన్న మల్లిఖార్జున రావు బాబా ప్రేమికులలో తొలి తరం తెలుగు పెద్దలలో ముఖ్యులైన **K.D.R.M.** లలో ఒకరు.

శ్రీ **M.** మల్లిక్, పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు నివాసి.

కుటుంబశాస్త్రి గారి సన్నిహిత మిత్రుడు. వీరిరువురూ కలిసి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ మల్లిఖార్జునరావు భారత సేవక్ సమాజ్, జిల్లా శాఖాధ్యక్షులుగా పనిచేసేవారు. మంచి దాత. దాతృత్వంలో ఆయన చేతికి ఎముక లేదనే వారు. పాండిచ్చేరీలోని అరబిందో- శ్రీమాతల అనుచరులు. రాజకీయాలలో కాంగ్రెస్ కార్యకర్తగా ఉండేవారు. శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ క్రొవ్విడి లింగరాజు, స్వామీ సత్యప్రకాశ్, మల్లిపూడి పళ్ళంరాజు, కళా వెంకట రావు వంటి రాజకీయ నాయకులకు సన్నిహితులు.

1952లో డా॥ ధపపతి రావు నాయుడు గారి ద్వారా అవతార్ మెహెర్‌బాబా పరిధిలోనికి వచ్చిన శ్రీ మల్లిక్, బాబాసేవకు అంకితమయ్యారు. శ్రీ కుటుంబశాస్త్రి, ధర్మారావు నాయుడు, స్వామీ సత్యప్రకాశ్ వారలతో కలిసి అనేక బాబా కార్యక్రమాలు నిర్వహించారు. బాబావారి ఆదేశం మేరకు ఈ సంస్థను స్థాపించి బాబా సాహిత్యాన్ని ప్రప్రథమంగా తెలుగులో ఎందరికో వీరు అందించారు. వారి ప్రచురణలలో ముఖ్యంగా- మెహెర్‌బాబా ఉపదేశములు (అనువాదం- శ్రీ బులుసు వెంకటేశ్వర్లు), మెహెర్ గీతావళి - శ్రీ బాలగోపాల భాస్కరరాజు), శ్రీ మెహెర్‌బాబా జీవిత చరిత్ర (శ్రీ దిగవల్లి శేషగిరి రావు), మెహెర్ బాబా సుభాషితములు, బాబా ప్రార్థనాదికములు, అవతార్ మెహెర్‌బాబా స్తవము (శ్రీ మంచెం బుచ్చి లింగప్ప శాస్త్రి), A Short life sketch of Avatar Meher Baba by Sripada Rao, మెహెర్‌బాబా భజన కీర్తనలు - శ్రీ మల్లిపూడి శివరామ గాంధీ (బాబ్జి), ముఖ్యమైనవి.

ఈ విధంగా వారు బాబా సాహిత్య సేవకు ఆంధ్రలో ఆధ్యులు. శ్రీ స్వామీ సత్య ప్రకాశ్‌జీ స్థాపించిన దివ్య వాణి తెలుగు, ఆంగ్ల పత్రికల నిర్వహణకు ఆయన తన వంతుగా సహాయం అందించారు. అవతార్ మెహెర్‌బాబా ఆంధ్రా సెంటర్ కార్యనిర్వహణ కమిటీలో ఆయన పని చేసారు. ❀





# అవతారుని నామం అందరి నోట గానం

## తుమ్మలపల్లి కళాక్షేత్రంలో

సెప్టెంబరు 26 సా॥ 4 నుండి 8.30 దాకా

చెన్నై నగరంలో వుంటున్న బాబా ప్రేమికులు శ్రీ శ్రీనిబాబు ఇటీవల రూపొందించిన 40 చరణాల మెహెర్‌బాబా జీవిత చరిత్ర రూపక చిత్ర సి.డి.లను సెప్టెంబర్ 26న విజయవాడలో విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలోని స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక సహవాస్ కార్యక్రమం సా॥ 4 నుండి 8.30 వరకూ ఏర్పాటు చేసినట్లు శ్రీనిబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దేవరావు (బెంగళూరు), శ్రీ బి.రామకృష్ణయ్య, శ్రీ ప్రసాద రాజు, శ్రీ జనార్ధన్‌రావ్, ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు.

# మెహెరాబాద్‌లో కంటి ఆపరేషన్లు

మెహెరాబాద్‌లోని మెహెర్ హెల్త్ సెంటర్‌లో కంటి ఆపరేషన్లు నిర్వహించడానికి ఒక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైంది. ఇందుకు సుమారుగా 05 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. కాగా బాబా ప్రేమికులు శ్రీ కె.హెచ్.కె. ప్రసాద్, హైదరాబాద్ తనవంతుగా రూ. 3.5 లక్షలు విరాళంగా ప్రకటించారు. కాగా కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటులో తెలుగువారు ముందుండి తగిన ఆర్థిక సహాయం అందజేయవల్సిందిగా శ్రీ వై. యస్. రావ్ విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సహాయం చేయగోరువారు. ఆంధ్రా రెస్ట్‌హౌస్ ఆన్‌లైన్ అకౌంట్ నెంబర్లు- సెక్రటరీ, ఆంధ్రా మెహెర్‌బాబా సేవాశ్రం సొసైటీ, మెహెరాబాద్ పేరు మీద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వి.ఆర్.డి.ఐ బ్రాంచ్, అరంగావ్, ఎస్.బి.అక్కౌంట్ నెం.31057241962, బ్యాంకు ఐ.ఎఫ్.ఎస్.నెం. ఎస్.బి.ఐ.ఎన్.0010712. పంపి శ్రీ వై.ఎస్.రావు, కార్యదర్శి, ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్, అడ్రస్సుకు తెలియజేయవల్సింది.

ఈ నగదు ముట్టిన తర్వాత అహ్మద్‌నగర్‌లోని బాబావారి ట్రస్టుకు అందజేసి, వారిచ్చిన రశీదును సంబంధితులకు పంపగలమని శ్రీ వై.యస్. రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మరిన్ని వివరాలకు శ్రీ వై.యస్. రావ్‌ఫోన్- 09011751910 లేదా 9848111671 సంప్రదించగలరు.

# సాధకునికొక సూచన

**-ఎ.సి.ఎస్.చారి, విశాఖ,**

పుట్టుక జీవికి ప్రారంభం కానట్లే, చావు అంతము కూడ కాదు. చావు అనగా జీవాత్మ, స్థూలశరీరము నుండి వేరయి, సూక్ష్మశరీరముతో, మనస్సులోనున్న వాసనలు (Impressions) తో కలయుటయే, ఈ వాసనలో మరల రాబోవు జన్మలకు బీజములగుచున్నవి. కోర్కెల వలననే కదలిక కలుగుచున్నది. కోర్కెలకు మనస్సే కారణము. మనస్సు నిశ్చలముగా నుంచిన ప్రశాంతముగా ఉండుటకు అవకాశము కలుగజేస్తుంది. దాని గురించి సాధకులు ఒకే రూపం ఒకే నామమును ఎంచుకొని ధ్యాన నిమగ్నులవుతారు. దానివలననే వారు ఆనందముగా ఉండగలుగుచున్నారు. బాహ్య ప్రపంచము చూస్తూ ఉంటే ఎన్నో ఆలోచనలు కలుగుతూ ఉంటాయి. ప్రతి ఆలోచన అనుభవములోనికి వచ్చె ప్రయత్నం చేస్తూ ఉంటుంది. దాని వలన ఆనందం, లేదా దుఖ్ఖం కలుగును. ఇది తాత్కాలికమని తెలుసుకున్న ఎడల, దాని నుండి ఎటుల బయటపడాలని ప్రయత్నమునకు దారి తీస్తూంది. ఇలాంటి కదలికలకు కోర్కెలే కారణము. ఇవన్నియు మనస్సు నుండే ఉద్భవిస్తూంటాయి. దీనివలన శాంతి కలుగదు కాని, కొన్ని యిబ్బందులకు కారణమవుతుంటాయి.

మనస్సు, హృదముతో మేళవించినపుడే స్వస్థతకు, సాధకుని పురోగతికి దోహదము కలిగిస్తూంటుంది. మనస్సు కోర్కెలకు (ఆలోచనలకు) స్థానము. హృదయము ప్రేమకు (అర్థం చేసికొనుటకు) తావు. అందుచే యీ రెంటిని కలిపి జీవించిన స్థూల ప్రపంచములో ఆనందముగా జీవించుటకు అవకాశము కలుగుతుంది.

స్థూల శరీరములోని వాసనలు క్రమముగా ఖర్చయి సూక్ష్మ శరీరములోనికి తావు కల్పిస్తుంది. తరువాత మానసిక శరీరమునకు, దైవీ చైతన్యమునకు దారి కలుగజేస్తుంది. ఇదిగాక సాటివారిని, యితర ప్రాణులు ఎడల సద్భావనతోను, మరియు సాదువులు, సత్పురుషులు తారసపడినపుడు వారిని గౌరవ భావముతో చూడవలయును. ఎందుకనగా వారిలో కూడ పరమాత్మ (అనంత చైతన్యము) ఉన్నది కాబట్టి. ఇక్కడ యింకొక విషయము గమనించవలసి యున్నది. ఈ నామస్మరణలో తననుతాను మరిచే (తన్మయత్వం) స్థితికి రావలయును. అట్లుకానిచో నేను చేస్తున్నాను అనే అహంకారమునకు చోటు కలగును. దాని వలన గమ్యం దూరమౌతుంది.

ఒక గురువును ఆశ్రయించినపుడు. ఆ గురువు ఆజ్ఞను పాలన చేసినపుడు నీ అహంకారమునకు చోటు ఉండదు. ఇది గురువు నాశ్రయించినపుడు జరిగే విషయము.

సాధనలో ఒకే రూపం, ఒకే నామమును సర్వదా మననము చేసిన (constant remembrance) గమ్యం తొందరగా చేరుటకు అవకాశమున్నదని మరొకసారి మనవి. ❀







**మెహెర్ ఆశ్రమము - రాజమండ్రి (1965)** Front row (sitting) left to right 1) Sri Pukarji (P.D.Nigam) 2) T.S.Kutumba Sastri, 3) Amarsing Saigal, 4)Adi K. Irani, 5) Swamy Satya Prakashji, M.R.Appa Rao, ACS ChariStanding: N.Bhimasankaram (Near Pukarji), G.S.N.Murty (Behind Kutumba Sastri), N.Dharma Rao (Behind Adiji & Swamiji), DV.S. Murthy (Behind Swamiji), TVS Prasad (Behind ACS Chary), Krovvidi Linga Raju (Near ACS Chari) P.S.N.Raju (Behind Linga Raju), Konda Venkateswarlu (Behind PSN Raju), KV Surya Narayana (2nd row behind Pukarji), K.M Gandhi (behind N.Dharma Rao - 3rd row overlapping the sign board on right side).



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

కాసేపటికి కొండపై నుంచి వొకరు వచ్చారు. అతనూ మండలిలో వాడే. రాత్రిపూట బాబా గొయ్యిగది దగ్గర కాపలా వుంటున్నాడు. అతను వీళ్ళ మాట విని, సన్యాసి చెప్తున్నది నిజం కావచ్చు అన్నాడు. రాత్రి బాబా దిగువ మెహెరాబాద్‌కి వచ్చారు. ఏదో పనివుందని కొండదిగారు. కాసేపయ్యాక వెనక్కి వచ్చారు అని చెప్పాడు. ఈసారి అవాక్కు కావటం మండలివారి వంతు అయింది. సన్యాసి మహాశయుడిపై గౌరవం పెరిగింది. మరింత మర్యాద చేశారు. ఉపాహారం తిన్నాక అతను తన దారిన వెళ్ళాడు.

ఈ సంగతి విన్న బాబావారు ఏమన్నారో తెలుసా? నిన్న వచ్చిన వాళ్ళందరిలోకీ సన్యాసి చాలా అదృష్టవంతుడు. అతని భక్తి నన్ను మురిపించింది. నన్ను దర్శించాలన్న పట్టుదల నన్ను కదిలించింది. అందుకనే ఏకాంతవాసంలో వుండి కూడా కొండ దిగిరావాల్సి వచ్చింది. అతని కోర్కెతీర్చాను. భగవత్ దర్శనం కావాలంటే, ఈ సన్యాసికున్నంత తపన అవసరం. నిన్న కొందరు వో పార్శీ జంట కూడా వచ్చారు. వాళ్ల రాక కూడా వృధాపోలేదు. వాళ్ళ శక్తికి దగ్గ ఫలితం దక్కింది. షికారుగా వచ్చిన పార్శీలు కూడా ఆధ్యాత్మిక లబ్ధి పొందారు. ఆ సంగతి వారికి తెలియదు. **మెహెరాబాద్ దైవ క్షేత్రం. ఇక్కడికి తెలిసివచ్చినా తెలియక వచ్చినా ఫలితం వుంటుంది.** ఆ భార్య భర్తల సంగతి తీసుకోండి. ఎంతో భక్తితో వచ్చారు. నా దర్శనం కోసం ఎదురు చూశారు. మండలి వారు చెప్పిన కథలు విన్నారు. వాళ్ళ భక్తి శ్రద్ధలు వృధాపోలేదు. వాళ్ళ ఆరాధనకి తగ్గ ఫలం వాళ్లకీ లభించింది. వాళ్లకీ సంగతి తెలియదనుకోండి. అయితేనేమిటి అన్నారు. భగవద్దర్శనం కోసం మనసావాచా తపించాలి. కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూడాలి. అటువంటి భక్తి దేముడుని కొండ దిగి భక్తుడి దగ్గరకు వచ్చేలా చేస్తుంది, అని బాబా వారు పేర్కొన్నారు.

మే ఒకటవ తేదీన కూడా బాబా వారు భక్తి గురించి మాట్లాడారు. బ్రహ్మైక్యం, జీవుని గమ్యం, ప్రేమికుడు, ప్రియతముడి, ప్రేమ అంతా ఏకమవుతారు ఆఖరికి. ఈ ఉద్దాత్తస్థితిని వో పరిషయన్ కవి చక్కగా వర్ణించాడు. నా హృదయాంతరాలు నిండినై. ప్రియతముని తలంపులతో ఆయన గురించి ఆలోచిస్తూ నా వునికి కోల్పొయాను





నేను. నా పేరు తుడిచి పెట్టుకుపోయింది. అని అన్నాడా కవి. కాబట్టి పిల్లలూ మీలో అంతటి ఉదాత్త ప్రేమ పెల్లుబకాలి. మీకు ప్రభువు కన్పిస్తాడు దూరం నుంచి అయినా. ప్రియతముడిని ప్రేమారాధించవచ్చు. ప్రియతముడికి దగ్గర, దూరం అన్న బేధం లేదు. ప్రియతముడిని ఎక్కడి నుంచి అయినా ఆరాధించవచ్చు. మీకు కావాల్సింది ప్రేమ. ప్రభువు పైనే దృష్టివుంచితే, మీ ఆలోచనలన్నీ ప్రభువుపైనే వుంటే ప్రేమ పెల్లుబుకుతుంది అని తెలియజేశారు.

అబ్దుల్లా పక్రవాన్ బాబావారి ప్రేమలో మునిగి తేలాడు. ప్రేమాశ్రమ పిల్లవాడి అనుభవం, అనుభూతి విలక్షణమైనది. బాబా దయవల్ల ఆరవ భూమికకి వెళ్ళగలిగాడు. అప్పుడేమయిందీ అతని మాటల్లో....

ఒకరోజున బాబా తమ ప్రవచనం ముగించారు. మా అందరి కేసి చూశారు. ఒక్కో పిల్లాడి మొహం చాలా సేపు ఎగాదిగా చూశారు. ఎందుకు అలా చూస్తున్నారో తెలీదు. కాసేపు మా కేసి చూశాక అన్నారు. నాకు అర్హుడనిపించిన వాడిని ప్రేమ బందీని చేస్తానన్నారు. జీవన శక్తిని ప్రసాదిస్తాను అన్నారు. సత్యము వొక్కటే నిజమైనది, విలువైనది. మిగిలినవన్నీ శుద్ధ దండగ అని పేర్కొన్నారు. బాబా మొహం కేసి చూడలేక నేను తలదించుకొన్నాను. ఎందుకు చూడ లేకపోయాను అంటే బాబా మొహం కోటి సూర్యులకాంతిలా మెరుస్తోంది. అందుకనే బాబాకేసి చూడలేక తలదించుకొన్నాను. బాబా నన్ను గమనించారు. చరుకుగా వుంటావా అని అడిగారు. చురుకుగా వుండు. చురుకుగా వుండాలన్న ప్రయత్నం చేయి అని సలహా యిచ్చారు. నువ్వు చురుకుగా వుంటే నీ మిశ్రధాతు శరీరన్ని మేలిమిబంగారంగా మారుస్తాను అన్నారు.

బాబా మాటలు నన్ను వో మత్తులో పడేసేయి. ఆ వేళ రాత్రి అంతా ప్రేమ మత్తులో గడిపాను. తెల్లారినా అంతే, అదొక అనిర్వచనీయమైన స్థితి. హాకీ ఆడుతుంటే, ఏమిటీ, ఇలా వున్నాడు అని అడిగారు అందరూ. నిలబడ్డా, పరుగెత్తినా అదొక రకంగా వున్నాడట. నా మొహం రంగు కూడా విలక్షణగా కనిపించి ఏమయిందబ్బా, వీడికి అని తోటి విద్యార్థులు ఆశ్చర్యపడ్డారు.

మధ్యాహ్నం భోజనానికి కూర్చొంటే అన్నం తినాలనిపించలేదు. వో నాలుగు మెతుకులు నోట్లో వేసుకొన్నానంతే. నాలో ఏదో మార్పు వస్తున్నట్లనిపించింది. ఒక్కసారి ఎక్కడ లేని వేడి నన్ను చుట్టు ముట్టింది.  అదేమి వేడి. మాటల్లో చెప్పలేను. ఏమిటీ ఇలా వుందీ అనుకొంటుంటే చీకటి చుట్టుముట్టింది. చీకటి అనే కంటే కళ్ళ ముందు వస్తువులు మాయం అవుతున్నాయంటే సబబు. దుఃఖం పొంగి పొర్లింది. దుఃఖం ఎలా వచ్చిందో ఎందుకు వచ్చిందో నాకైతే తెలీదు. లోపలి నుంచి తన్నుకు వచ్చినట్లు ఏడుపు వచ్చింది. వెక్కి వెక్కి  ఏడుస్తూంటే ఏమయిందీ నాచుట్టు ప్రక్కల ఎవరున్నారన్న స్పృహ పోయింది. స్మారకం తప్పింది. కాసేపు స్పృహ వచ్చాక కొత్త తపన పట్టింది. నేను ఎక్కడున్నాను? అతను ఎక్కడ? ఈ ప్రశ్నలు పదే పదే అడగటం మొదలుపెట్టాను.  బువాసాహెబ్ నన్ను అక్కున తీసుకొన్నాడు. బాబా చెప్పారే నన్ను మేలిమి బంగారంగా మారుస్తానని, ఆమాటల్ని గుర్తు చేశాడు. గాభరా పడకు అని వోదార్చాడు బువాసాహెబ్. హితవు బుర్రకెక్కితే కదా! ఏడుపు ఎక్కువైంది. చలి వేసిన వాడిలా వణికి పోయాను.  ఉచ్ఛ్వాస నిస్వాసాల వేగం పెరిగింది. వో నిమిషం స్తబ్దుగా కూర్చొన్నాను. ఇంకో నిమిషంలో ఏడుస్తాను. ఇలా వో గంటసేపున్నాను. కాస్సెపు నిద్రపోతున్నట్లుంటే ఇంకాసేపు మెళుకువగా వున్నాను. నిద్ర– మెళుకవుల మధ్య కొట్టుమిట్టాడుతాన్నాననిపించింది. అంతే,  అంతలో ఆనందంలో మునిగిపోయాను. అది ఆనందం కాదు. పరమానందం.  అది అసలు  పరమానందం కూడా కాదు. అదొక అనిర్వచనీయమైన స్థితి.  తల పైకెత్తాను. ఎదురుగా ఎవరున్నారో తెలుసా? నా ప్రియతముడు నిలబడి వున్నాడు. బాబాని చూడగానే మళ్ళీ దుఃఖం ముంచుకు వచ్చింది. అనాలోచితంగానే బాబావారి దివ్యపాదాలపై పడ్డాను. బాబా కంగారు పడ్డారు.  నీకు ఎలా తెలుసు? నాకు ఎలా తెలుసు అంతే, బాబా కేసి చూశాను కాబట్టి తెలిసింది. కళ్ళ మిరుమిట్లు గొల్పినట్లైంది. ఉపేక్షితావస్థలోకి  జారుకొన్నాను. కాసేపటికి స్పృహవచ్చింది. బాబాముందు కూర్చొని వున్నాను.  నాలో చలనం లేదు. వో రాతి విగ్రహంలా కుర్చొన్నాను బాబావారి కేసి తదేకంగా చూస్తున్నాను .ఏమి  ఆ సుందర రూపం. బాబావారిని  ఎంతగా చూసినా తనివి తీరటం లేదు. మళ్ళీ కళ్ళు తడి అయినాయి.   గుండెలో మంట ఎగెసి పడింది. పాట వినిపించింది. పాట ఇతివృత్తం తెలుసా? నిజమైన భగవత్ప్రేమ ఆ పాట ఇతివృత్తం. .

ఆ పాట ఏమని అంటే, ప్రియతమా నన్ను నేను కోల్పొయాను. అయినా ఇంకా నన్ను కోల్పోవాలని వుంది. నిన్ను చూస్తూ, ఇంకా చూస్తూ, వుండాలని వుంది. నిన్ను జుర్రు కోవాలనుంది అంటే నమ్ము. నీ కళ్లకి చెప్పాను. నా మనసులో మాట. నాకు  కిరీటం వద్దు. సింహాసనమూ వద్దు. నీ సేవలో నన్నో ఇసుక రేణువుగా మార్చు.  నాకాభాగ్యం చాలు. నా దగ్గర వో విగ్రహం వుంది. అంత అందమైన విగ్రహం. ఇంకెవ్వరి దగ్గరైనా





వుందా? తేనెలా నోరూరించే చంద్రుడు ఎవరి దగ్గరైనా వున్నాడా! ప్రియతమా! నీ కనుసన్నకే భూమి వొణుకుతుంది. ప్రళయం వచ్చినట్లు కంపిస్తుంది. ఒక్కమాట! నీ అందాల స్వర్గంలో నరకమనే  అగ్ని గోళానికి భయపడేదెవరు.  బాబా! నువ్వు దేవుడివి. నా వూపిరి నువ్వే. నువ్వు లేకపోతే నాకు సంతోషం లేదు, సుఖం లేదు. నువ్వు లేకపోతే పరమానందం లభించినా నేను పరవశం చెందను. నీవే నా జీవితం.  నువ్వు లేకుండా ఎలా బతకాలి? నీవే నా రెండు కళ్ళు. నువ్వు నువ్వు లేకపోతే నాకు కళ్ళే లేవు. అంధుడినయిపోతాను అని బాబాకి విన్నవించుకొన్నాను.

ఈ నా మాటలు పైకి ఎవరికీ వినబడలేదు.

నా మనసు మూగవేదన అది.

రోజులు దొర్లి పోతున్నాయి. వారాలు గడిచాయి. నా స్థితిలో మార్పు రాలేదు సరికదా ఇంకాస్తంత దిగజారింది. ప్రేమాగ్ని బడబాగ్నిగా మారింది.  నమ్మండి నమ్మకపోండి ఈ ప్రేమాగ్రి దహించ సాగింది. ఇది ఏ స్థితికి చేరింది అంటే స్నానం చేస్తున్నా  భోజనం చేస్తున్నా  ఈ పనీ ఆ పనీ లేదు,  ఏ పని చేస్తున్నా నా మనస్సు బాబాపైనే వుంటోంది. నా ఆలోచనలన్నీ బాబా చుట్టారా తిరుగుతున్నాయి.  బాబాను ఒక్కక్షణం కూడా మరచి పోవటం లేదు. బాబా ప్రేమ  మత్తులో మునిగి పోతున్నాను. 1927 డిసెంబరు నాటికి తిండి తినాలన్న ధ్యాస పోయింది. బట్టలు ఎలావున్నా పట్టించుకోవటం లేదు. శరీరం స్పృహలో  లేనే లేదు. చుట్టు ప్రక్కల ఏమవుతోందీ పట్టటం లేదు. నా ధ్యాసంతా బాబా పైనే. బాబా నామమే నా వూపిరి. నామ జపం ద్వారా భగవంతుడిని స్మరిస్తున్నాను.

ఒక రాత్రి ఏమయిందీ, ఎప్పటిలా అందరం– పిల్లలు, మండలి వాళ్ళు బాబా చుట్టూ చేరాము. బాబావారు ఏదో ప్రవచనం చెప్తున్నారు. బాబా మాటల్ని శ్రద్ధగా వింటున్నాను. ఇంతలో ఏమయిందో తేలీదు.  బ్రహ్మాండమైన వెలుతురు ఆవరించింది. ఏం తేజస్సు అది. సూర్య కోటి ప్రభల కాంతి కూడా ఆ తేజస్సు ముందు దిగదుడుపే. బాబా అంటూ ఎలుగెత్తి పిలిచాను. వెంటనే స్పృహ తప్పింది. అలా ఐదు గంటలు అపస్మారకంగా పడివున్నానట. స్పృహ వచ్చాక బాబా దగ్గరకి నన్ను తీసుకు వెళ్ళారు. బాబా నన్ను వోదార్చారు. నిద్రపో అన్చెప్పారు. అప్పటి నుంచి కొత్త అలవాటు ఏర్పడింది.  ఏమిటా అలవాటు! బాబావారి సమక్షంలోకి రాగానే. వారి దివ్య  పాదాలపై శిరస్సు వుంచి అంజలి  ఘటించే వాడిని. ఆ పాదపద్మాలను  తనివి తీరా ముద్దు పెట్టుకొనేవాడిని. అదేమిటో బాబా పాదాలని ఎంతసేపు ముద్దాడినా శిరస్సు పాదాలపై వుంచి ప్రార్థించినా వూరట దొరక లేదు. మనస్సుని పట్టి  పీడిస్తున్న గందరగోళం దూరంకానంది. బాబాపై మనస్సు లగ్నం చేశాను. బాబా చుట్టూ మనస్సు తిరుగుతోంది. మరో ఆలోచన లేదు.

దీంతో ఎక్కడ లేని శాంతి దొరికింది. తపం, ధ్యానం లేకపోయినా పరమ సుఖం నా పరమయింది. బాబా మొహం కేసి చూస్తుంటే ఇంకా చూడాలనిపిస్తుంది. ఎంత స్వచ్ఛంగా వుంటుందో ప్రియతముని దివ్య సుందర రూపం. రాచఠీవి వుట్టిపడుతోంది. నాదృష్టి బాబా మొహంపైనే. ఆ అందాన్ని నా రెండుకళ్ళతో ఆరాధిస్తున్నాను. ఈ అనుభవం తర్వాత నాకు ఏకాగ్రత బాగా కుదిరింది. బాబానే స్మరిస్తున్నాను. అనుక్షణం ఇదొక సహజ సాధన. ఆసాధనలో తిండి ధ్యాస లేదు. ఎండలో కూర్చొన్నా , వర్షంలో తడుస్తున్నా ఏమీ పట్టలేదు. ఎందుకో కళ్ళు చెమర్చటం మానలేదు. కన్నీరు ధారగా కారుతూనే వున్నాయి.

జనవరి నెల్లో (1928) నా ఆంతరంగిక మానసిక పరిస్థితి పూర్తిగా మారింది. సూర్యస్తమయం అవుతుంటే బాబాకి దగ్గరగా కూర్చొన్నా నావాళ. వున్నట్టుండి ఏడుపు వచ్చింది. గావు కేక పెట్టాను. గొంతు ఎత్తి మనోనేత్రం తెరుచుకొంది. దివ్యకాంతుల తేజోమూర్తి దర్శనమిచ్చాడు. వొళ్ళు పులకరించింది. నా గుండె, నా ఛాతి, కాళ్ళు, చేతులు, నరాలు, ఎముకలు, చివరకి నా ఒళ్ళు అంతా ఆ దివ్య తేజస్సుని కాంతితో నిండిపోయినై. నా హృదయం మూలమూలకీ దివ్య కాంతి చొచ్చుకు పోయింది. నాకు విస్మయం, సంభ్రమం, భక్తి పూర్వకమైన భయం, సమపాళ్ళలో కల్గినాయి. అంతే ప్రాపంచిక స్పృహ పోయింది. అలా ఐదు రోజులున్నాను. ఈ ఐదు రోజులూ నాకు ప్రభువు సుందర రూపం తప్ప ఇంకేమీ కనబడలేదు. నా ప్రియతముడు పరమ గురువు మెహెర్‌బాబా దర్శనంతో శరీరం పులకరించింది. ఆనందం పరమానందమయింది. 'పుణ్య భూమిలో వున్నారు. చెప్పులు తీసేయి, అని అంతర్వాణి హెచ్చరించింది ప్రభువు దివ్యరూప దర్శన భాగ్యంవల్ల నాకో సంగతి అవగతమైంది. యావత్తు ప్రపంచం, వో మిధ్య అని తెలిసింది. ప్రాపంచిక సుఖాలు వో కల. అదంతా వో మాయ. మనిషిని ఇవి బంధించి పడేస్తాయి. సద్గురువు కొంగుపట్టుకొంటేనే మాయా వలయం నుంచి బయటపడగలమని తెలుసుకొన్నాను. మాయా ప్రపంచం నుంచి శాశ్వత స్వేచ్ఛకి అసలు సిసలైన సద్గురువు అవసరమని గుర్తించాను.

నేను అపస్మారకంగా పడివుంటే, బాబావారు మండలికి చెప్పారుట. ఈ కుర్రాడు ఆరో భూమికకి ఎదిగాడని. అప్పుడే నాకు ఛోటా బాబా అన్న ముద్దుపేరు పెట్టారని అబ్దుల్లా పత్రవాన్ చెప్పాడు. పెరిగి పెద్దవాడయ్యాక ఏం చేశాడు. తిరిగి స్వదేశం వెళ్ళి పోయాడు కదా! అక్కడ ఎలావున్నాడు? బాబా ఇంకా గుర్తున్నారా? ప్రాపంచిక సుఖాల వెనుక పడ్డాడా! మానవసేవకి మాధవ సేవకీ జీవితాన్ని అంకితం చేశాడా? ఈ ప్రశ్నలకి అబ్దుల్లా సమాధాలు చెప్పాడు వోసారి.





మెహెరాబాద్ నుంచి మా దేశం పరిష్యా (ఇప్పుడు ఆ దేశం పేరు ఇరాన్) వెళ్ళిపోయాను. బోల్డంత డబ్బు సంపాదించే అవకాశాలు వచ్చాయి. భూ కామందుని కాగలిగేవాడినే . ఎన్నో ఇళ్ళు కొనుక్కోనే అవకాశాలు వచ్చాయి. కానీ ప్రాపంచిక సుఖాల కేసి పోలేదు. నాకంటూ చిల్లిగవ్వంత ఆస్తి సంపాదించ లేదు. అద్దె ఇంట్లోనే వుంటున్నాను. మాది సాదా సీదా జీవితం. కష్టపడి పని చేశాను. వచ్చిన డబ్బుతో పిల్లల్ని చదవించాను. నిరుపేదలకీ నిర్భాగ్యులకీ సహాయం చేశాను. ఇరాన్ రెడ్ క్రాస్ సంస్థకి 27 ఏళ్ళు పనిచేశాను. వాళ్ల దగ్గర పైసా జీతం తీసుకో లేదు. ఎందుకో తెలుసా? మానవ సేవ చేస్తోంది రెడ్‌క్రాస్ సంస్థ.

ప్రకృతి వైపరిత్యాలలో చిక్కుకొన్న వారికి చేదోడుగా వుంటారని, నా జీవితం సాఫీగా ఆనందంగా సాగుతోందీ అంటే అది బాబావారి ప్రేమ మహత్తు అంటాను. ప్రాపంచిక భోగ భాగ్యాల కోసం ప్రజలు వెంపర్లాడతారు. ప్రాపంచిక వస్తువుల వల్ల సుఖం వుంటుందన్నది వాళ్ళ భావన. ఇది తప్పు అభిప్రాయం. ప్రాపంచిక సుఖాల కోసం వెంపర్లాడం, వాటిని సమకూర్చుకోవడం అదే సర్వస్వమని పట్టుకు వ్రేలాడటం వల్ల లేని పోని బాధలు ఎదురవుతాయి. దుఃఖం పాలవుతాడు మనిషి. మరి అదే ప్రియతముడు దివ్య రూపాన్ని అంతర్నేత్రం ద్వారా చూస్తే ఎంత ఆనందం కలుగుతుంది? మనోనేత్రమే అక్కర్లేదు. మామూలు రెండు కళ్ళతో దివ్యసుందర రూపాన్ని చూడగలిగినా ఆనందం ద్విగిణీకృతమవుతుంది. మెహెరాశ్రమంతో వున్నప్పుడు, బాబా కృపవల్ల ప్రియతముడ్ని నాలో చూశాను. చుట్టు ప్రక్కల వారిలో చూశాను. ఎటు చూసినా ఆ పరిశుద్ధ ఆత్మ కనిపించారు. పరమ సద్గురువు కృప వల్ల నాకీ దివ్య దర్శన భాగ్యం లభించింది. ఏకధాటీన దివ్యమూర్తిని చూస్తూనే వున్నాను. ఆ దృష్టికి ఏమీ అంతరాయం రాలేదు. అది సద్గురువు నాకిచ్చిన వరం.

ముక్తాయింపుగా ఒక్క మాట చెప్తాను. బాబావారితో ఆశ్రమంలో గడిపిన ఆ రోజులు మధురమైనవి. ఇప్పుడు అక్కడ లేను. అలనాడు బాబావారు ప్రసాదించిన ఆంతరంగిక చైతన్య స్థితి ఇప్పుడు లేదు. ఐతేనేం, అప్పట్లో బాబావారు భోధించిన విలువల్ని మరచిపోలేదు.

వాణిజ్య వ్యాపారాల్లో కానీ, స్నేహితులు, ఇంటిచుట్టుప్రక్కల వాళ్ళతో ఇచ్చి పుచ్చుకోవడాలు కానీ, ఎందులోనైనా సరే బాబా మార్గాన్నే అవలంబిస్తున్నాను. నిజాయితీగా వుంటున్నాను. ధర్మం తప్పటం లేదు. పెద్దమనిషిగా వ్యవహరిస్తున్నాను. మిగతావాళ్ళలాగా నాకు ప్రాపంచిక భోగ భాగ్యాలపై ఆసక్తి లేదు. అని అబ్దుల్లా తన కథ చెప్పాడు.

## టోకా ఆశ్రమం

బాబావారి మాటలు వోకోసారి అంతు పట్టవు. ఏదో జరగబోయే సంఘటనకి సంకేతమనిపిస్తాయి. అంతే, ఆ మధ్యన తరుచు వో సుదీర్ఘ ప్రయాణం వుంటుందని అంటూ వచ్చారు. ప్రయణమా? ఎక్కడికి? ఎందుకు? ఈ ప్రశ్నలు చిక్కుప్రశ్నలుగానే మిగిలాయి.

ఆఘా ఆలీని వాళ్ళ నాన్న ఇంటికి తీసుకువెళ్ళినప్పుడు బాబా ఏమన్నారో గుర్తుంది కదా పాఠకమహాశయా. అంతా మళ్ళీ మొదటికే వచ్చిందన్నారు. మెహెరాశ్రమానికి సంబంధించి బాబావారీ వ్యాఖ్య చేశారనిపించింది అప్పట్లో . అయినా ఆ వ్యాఖ్య దేనికి సంకేతం? ఆ మర్మం తెలీయ లేదు మండలివారికి. మెహెరాబాద్‌లో మూటా ముల్లె సర్దేసి ఇంకో వూరికి ప్రయాణం కట్టిస్తారని వారు వూహించ లేదు.

కానీ అదే జరిగింది. అది ఎలా జరిగిందీ అంటే, కొంచెం వోపిక పట్టండి. సవివరంగా విందురుగాని.

మే ఏడవ తేదీన కొంతమంది బాబా దర్శనానికి వచ్చారు.

రమ్జూ బావమరది కూడా వాళ్ళతో వచ్చాడు. అతని పేరు- అబ్దుల్లా హరూన్ జాఫర్. మెహెరాశ్రమానికి తగిన జాగా పూనాలో వుందని బాబాకి చెప్పాడు. మాటల మధ్య ఏదో యధాలాపంగా చేశాడీ ప్రస్తావన.

బాబా వెంటనే స్పందించారు. ఇంకో చోటికి మారాలనివుంది అన్నారు. ఇక్కడ ఎండలు ఎక్కువ. ఎడారి వంటి ప్రాంతమిది అని పేర్కొన్నారు బాబా.

అబ్దుల్లా మాటలు వింటున్న మండలి వారు అవాక్కయ్యారు.

ఏమిటీ? ఇక్కడి నుంచి ఇంకో వూరికి మారటమే. అదేమన్నా ఆషామాషా పనేమిటి? ఒకళ్ళా ఇద్దరా! నాలుగు వందలమంది వున్నారిక్కడ. ఇంతమందిని ఇంకో చోటకి తరలించడం ఎంత కష్టమో అని మండలి వారు అనుకొన్నారు.

అయినా వాళ్ళకి ఎందుకట బెంగ! నడిచేవాడు నడిపించేవాడు నరుడు కాదు. నారాయణుడు.

ఏదో కవి గారు అన్నట్లు కల్లు అంగడి అయితేనేం, సత్రమయితేనేం దాన్ని ఎక్కడ నడపాలన్నది యజమాని ఇష్టం. ఎక్కడనుకొంటే అక్కడ తెరుస్తాడు. ఎప్పుడనుకొంటే అప్పుడు ఇంకోవూరికి మారుస్తాడు. అంతా యజమాని యిష్టం. అయినా ఈ మార్పులు, చేర్పులు చూసేవాళ్ళకే.





అసలు వ్యక్తికి పట్టవు.

అబ్దుల్లా బాబాతో ఏడవ తేదీన మాట్లాడాడు కదా. పూనా గురించి చెప్పాడు కదా. ఆ మర్నాడే బాబా పూనాకి బయలు దేరారు. అబ్దుల్లా చెప్పిన చోటు వెంటనే చూడాల్సిందే అన్నారు. తెల్లవారు ఝూమున నాలుగు గంటలకి కారెక్కారు. ఛోటా బాబా, మండలివారు కొంతమంది కూడా బాబా వెంట ప్రయాణం కట్టారు.

ఛోటాబాబా మెహెరాబాద్ దాటి బయటకి వెళ్ళి ఎన్నిరోజులయిందో? అతగాడు ఈమధ్య బాబాతోనే వుంటున్నాడు. తిండి, నిద్ర అన్నీ గొయ్యిగదిలోనే. మిగతా పిల్లల్ని కలవటం లేదు. బహుశా కాస్తంత బయటి గాలి పీలుస్తాడని ఈ కుర్రాడిని బాబా తమతో పూనా తీసుకువెళ్ళారేమో? ఇది కేవలం వూహగానమే సుమా! ఫలానా కారణంతో ఛోటా బాబాని నాతో తీసుకువెడుతున్నానని బాబావారు చెప్పలేదు.

మాటవరసకైనా ఆప్రస్తావన తేలేదు.

బాబా కారు పూనా దారిపట్టిన కాసేపటికి హజరత్ బాబాజాన్ మెహెరాబాద్‌లో అడుగు పెట్టింది. ఆమె పూనావాసి కదా. అక్కడి నుంచే వచ్చింది. అయితే ఈ అమ్మ, చెప్పాపెట్టకుండా ఎందుకు వచ్చిందీవాళ? ఇదొక చిక్కు ప్రశ్న. మండలివారిని కుశల ప్రశ్నలు వేసింది. స్కూలు పిల్లల్ని ముద్దాడింది. మెహెరాబాద్‌లో వుంటున్న వారందరికీ ఆలింగనం ఇచ్చింది. కాస్సేపు అలా కూర్చొందో లేదో, మళ్ళీ కారు ఎక్కింది. ఎక్కడికీ ప్రయాణం. ఇంకెక్కడికి. ఇంటికి పూనాకి. అక్కడ పూనా చేరిన బాబాకి జాఫర్ చూపించిన చోటు నచ్చలేదు. 'అబ్బే ! ఇది బాగా లేదని, పెదవి విరిచారు. వెంటనే తిరుగు ప్రయాణం కట్టారు. సాయంత్రానికల్లా మెహెరాబాద్ వచ్చేశారు.

మెహెర్‌బాద్ వస్తూనే బాబావారు ఏమన్నారో తెలుసా? 'ఈ వేళ ఆ ముసలాయన మళ్ళీ వచ్చాడు. ఇహ లాభం లేదు. ఇక్కడి నుంచి కదలాల్సిందే. మరో చోటికి వెళ్ళి పోవాల్సిందే, అన్నారు.

ముసలాయన అంటే ఎవరో కాదు బాబాజాన్ గారే. ఆవిడ వచ్చిన సంగతి బాబాకి తెలియకపోతేకాదు. ఈ మధ్యకాలంలో ఆ తల్లి ఇక్కడకి రావడం ఇది రెండోసారి.

గమ్మత్తు ఏమిటీ అంటే, పూనా వెడుతున్నప్పుడు, వెనక్కి వస్తున్నప్పుడు బాబా కారుకు బాబాజాన్‌వారి కారు ఎదురైంది. ఎవరి కారూ ఆగ లేదు. బాబావారి కారు ఆగలేదు. బాబాజాన్ కారూ ఆగలేదు. ఇలా ఎందుకు జరగుతున్నదీ చూసేవారికి అంతుచిక్కలేదు.

**-సశేషం**

# రాజాం సెంటర్ సహవాస్

శ్రీకాకుళం జిల్లా రాజాం సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబరు 19న ఉదయం 7 గంటల నుండి 2 గంటల దాకా ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు, అధ్యక్షులు శ్రీ పి.వి.ఆర్. మూర్తి (94408 87731) ఒక ప్రకటనలో తెలిపారు.

# విశాఖ నగరంలో మహిళా సహవాస్

సెప్టెంబర్ 5న విశాఖ నగరంలో అవతార్ మెహెర్‌బాబా మహిళా సహవాస్ జరిగింది. సుమారు 300 మంది స్త్రీ, పురుషులు, పిల్లలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి పాల్గొన్నారు..

బాబా ప్రేమికురాలు శ్రీమతి సావిత్రమ్మ గారు సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. విశాఖ మహిళా ప్రేమికులు ఈ సహవాస్ కార్యక్రమాన్ని బాబావారి సంకీర్తలనతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, ప్రసంగాలతో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం కేంద్ర కార్యదర్శి శ్రీమతి విజయలక్ష్మి మహిళా మండలి యొక్క ప్రాధాన్యతను తెలిపారు. కుమారి మాధవీ లత ముఖ్య వక్తగా ప్రసంగించగా, బాబా అన్న బెహ్రాం మనవరాలు, శ్రీమతి దిల్ రుబా'- మణిజా, మెహెరామాయిలతో తనకు గల అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఛీఫ్ మేనేజర్ శ్రీమతి హరిత పూర్ణిమ విచ్చేసారు. శ్రీ వల్లూరి నాగేశ్వర రావుచే రచించబడి, సుమారు 50 మంది పిల్లలతో "కళా వాహిణి" సంస్థ వారు ప్రదర్శించిన, నృత్యరూపకం అలరించింది.

# గుంటూరు సెంటర్‌లో

గుంటూరు సెంటర్‌లో ఆగష్టు 10 న, సెంటర్‌లో బాబా విగ్రహం ఏర్పాటు చేసి దశాబ్దంన్నర పైబడిన సందర్భంగా 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపినట్లు శ్రీ అచ్యుతరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మల్లిఖార్జునరావు, ఎడిటర్, బిలవడ్ బాబా ఆంగ్ల మాస పత్రిక,హైదరాబాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## క్విక్.. క్విక్.. ...

**మీ అడ్రస్సులో మార్పులూ చేర్పులూవున్నా, మీ సెంటర్ సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నా మాకు SMS 99595 53218 పంపండి.**





# డాన్ ఇ. స్టీవెన్స్ హైదరాబాద్ పర్యటన

**-సంచారి**



పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్ ఇ. స్టీవెన్స్ ఇటీవల ఆగష్టు 14, 15 తేదీలలో హైదరాబాద్‌కు రెండ్రోజుల పర్యటనకై వచ్చారు. ఆగష్టు 14న కోఠి బాబా సెంటర్లో, ఆ మర్నాడు ఆదివారంనాడు జూబ్లీ హిల్సు కేంద్రంలో ఆయన బాబాతో ఆయనకు గల సన్నిహిత విషయాలు అనేకం చెప్పారు. ఆయన మాటల్ని బాబా ప్రేమికులు శ్రీ యం.వి.ఆర్.కె.బాలాజీ అనువదించారు. ముందుగా, శ్రీ డాన్ తన వ్యక్తిగతం గురించి క్లుప్తంగా చెబుతూ, 'తన తండ్రి తన 7 సంవత్సరాల వయస్సులోనే చనిపోయాడన్నారు. ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. తమ తల్లి అనేక కష్టాలుతో తమని విద్యావంతుల్ని చేసిందని అన్నారు. కోలాంబియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నానన్నారు. సూఫీ మార్గం నన్ను ఆకర్షించిందన్నారు. ఆ మార్గంలోని రబియా మార్టిన్ ఓ రోజున మెహెర్‌బాబాకు నన్ను పరిచయం చేసిందన్నారు. మెహెర్‌బాబా నా తొలి పరిచయంలోనే నన్ను ఆకర్షించారన్నారు. రబియా మార్టిన్ నన్ను బాబాకు పరిచయం చేస్తూ ఈతను నా బిడ్డలాంటివాడని బాబాతో చెప్పింది. ఇందుకు బాబా ఏమన్నారో తెలుసాండి.. ఈతను సూర్యుడు పుట్టకముందునుంచీ నాకు తెలుసని బాబా అన్నారు. బాబావారి ఈ మాటలు నా హృదయాన్ని సూటిగా తాకాయి. ఆనాడు బాబావారి ముందు మాటలు రాని మూగవాని మాదిరిగా వుండిపోయానని శ్రీ డాన్ తన మధురస్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆనాటి నుండి మెహెర్‌బాబాను అనుసరించాను. డాన్ బాబా రాసిన పలు గ్రంధాలకు సంపాదకత్వ బాధ్యలు చేపట్టారు. ఈ విషయమై మాట్లాడుతూ బాబా మాటలు చాలా శక్తివంతమైనవి. అవి అంత ప్రేరణ కల్పిస్తాయి అని అన్నారు. డాన్ తనతో పాటుగా మరో 20 మంది పాశ్చాత్యులతో కల్సివచ్చారు. చివరిగా, మెహెర్‌బాబాను మన బ్రతుకుతెరువు కోసం కాకుండా, భగవదర్శనం, భగవత్ సాక్షాత్కారం కోసం ప్రార్థించాలని హితవు చెప్పారు.

# న మే భక్తః ప్రణశ్యతి



ఈ పుస్తకాన్ని చదివిన ప్రతివారూ, ప్రతి ఒక్కరూ తప్పక చదివితీరాలనీ, ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో ఈ పుస్తకం ఉండాలనీ, మీ తరఫున పెళ్ళిళ్ళు, పుట్టిన రోజుల కానుకగా ఇవ్వదగ్గ అరుదైన బహుమతి న మే భక్త ప్రణశ్యతి అని పలువురి పెద్దల - పిన్నల స్వచ్ఛందాభిప్రాయం...

**చిరిగిన చొక్కానైనా వేసుకో... ఒక పుస్తకాన్ని తప్పక కొనుక్కుని చదవమని - ఓ కవి బ్రహ్మ హిత వాక్యం.**

ఈ పుస్తకం ఖరీదు రూ150/-. ఈ పుస్తక ప్రచురణ పుస్తకాలు అమ్ముడుపోగా వచ్చే నగదునంతటినీ మెహెర్‌బాబా పుస్తక ప్రచురణకు తోడ్పాటు నిధికి అందజేయాలని నిర్ణయించడమైంది. శ్రీమతి మల్లాది శారద పుస్తక ప్రచురణకయిన ఖర్చుకు సహకరించారు. కాగా ఈ పుస్తకాల విక్రయ-రాబడి వివరాలు మెహెర్‌బాబా వార్షిక జమా-ఖర్చులలో సవివరంగా మీరు పరిశీలించవచ్చు. ఈ పుస్తకాన్ని మా అల్మారాలో అలంకరించండి. కొద్ది ప్రతులే వున్నాయి. త్వరపడండి.

**ప్రాప్తి స్థానం- శ్రీమతి యం. శారద, మెహెర్‌బాబా మాస పత్రిక,
గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ఫ్లాట్ నెం.32,
జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087,ఫోన్: 99595-53218.**

# శ్రీ ఆది శేషు

శ్రీ ఆది శేషు ధర్మవరం ఆగస్టు 17 తెల్లవారు ఝామున 5 గంటల సమయంలో బాబాలో ఐక్యమయ్యారు. ఎప్పుడూ చిరునవ్వుతో, నిష్కల్మషంగా, బాబా ప్రేమికులందరితో కలిసి మెలిసివుండే ఆది శేషు తన మెడ భాగంలో కొంతకాలంగా స్వల్ప అస్వస్థతగా వున్నారని వారి కుటుంబ సభ్యులు చెప్పారు. అయితే 17 వ తేది తెల్లవారుఝామున 5 గంటల సమయంలో తీవ్ర గుండెపోటుతో శ్రీ శేషు బాబాలో లీనమయ్యారు. బాబా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శ్రీ ఆది శేషు మెహెర్‌బాబా పత్రికకు చిరకాలంగా సన్నిహిత మిత్రులు. వారి కుటుంబ సభ్యులందరికీ మెహెర్‌బాబా పత్రిక పాఠకులందరి తరపున మా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నాము.

**- సంపాదకవర్గం.**





# శ్రీ సన్యాసి రాజుకి వీడ్కోలు

శ్రీ సన్యాసిరాజు,విజయనగరం నుండి ముంబాయికి తమ మకాం మార్చుతుండటంతో, స్థానిక బాబా సెంటర్ స్థాపకులలో ఒకనిగా గుర్తింపు గల శ్రీ రాజుగారికి ఉచితరీతిన మెహెర్‌బాబా సమక్షంలో గౌరవ వీడ్కోలు పలికామని శ్రీ చింతామణి ఒక లేఖలో పేర్కొన్నారు.

# మెహెర్ గాన మంజరి సిడి విడుదల

శ్రీ సి.వై.చింతామణి విజయనగరం రూపొందించిన మెహెర్‌గాన మంజరి ఆడియో/విజువల్ సి.డిని అక్టోబర్ 23న అనంతపురం బాబా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రేమిక సహవాస్‌లో విడుదల చేయనున్నట్లు శ్రీ చింతామణి తెలిపారు. ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ బండారు చిట్టిబాబు ఈ సిడిలకు సంగీత దర్శకత్వం వహించారు.

సుమారు 11 పాటలతో రూపొందించిన ఈ సిడిలను ఆంధ్ర మెహెర్‌బాబా సెంటర్ ఆధ్వర్యంలో విడుదల చేయనున్నట్లు శ్రీ చింతామణి తెలిపారు.

# వివాహం

శ్రీమతి వల్లూరి రమణి, శ్రీ రామకృష్ణ శాస్త్రి గార్ల పుత్రుడు చి॥ రామచంద్ర సత్యనారాయణ వివాహము చి॥ల॥సౌ॥ వర లక్ష్మీదేవితో, ఎస్.వి. ఫక్షన్‌హాల్, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, రాజమండ్రిలో 21.08.2010, శనివారం వైభవంగా జరిగింది. కాగా హైదరాబాద్‌లో స్థానిక హోటల్‌లో వివాహ రిసెప్షన్ ఇచ్చారు. బాబా ప్రేమికులు అధికసంఖ్యలో హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వివాహం

శ్రీమతి & శ్రీ కదలి పల్లవరాజు గారి పుత్రుడు చి॥ కదలి మెహెర్ వివాహము చి॥ల॥సౌ॥ భవ్య ప్రియతో, శ్రీ అపూర్వ కళ్యాణమండపం, ఇసుకతోట, విశాఖపట్నంలో 2.09.2010, గురువారం రాత్రి 7 గంటలకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# నిలుపుదల

2008/2009 నుండి మెహెర్‌బాబా పత్రికకు వార్షిక సభ్యత్వం చెల్లించని సుమారు 50 మంది సభ్యుల అడ్రస్సులు తొలగించి, పత్రికను నిలిపివేయడమైందని తెలియజేసుకుంటున్నాము. **- పత్రిక మార్కెటింగ్ విభాగం.**

# భాగ్యనగరంలో బాబా సహవాస్

**– పి.యస్.కె. శర్మ, హైదరాబాద్.**

సెప్టెంబరు 11, 12 తేదీలలో మెహెర్ ప్రేమిక సహవాస్ కోఠి, జూబ్లీ హిల్సు బాబా సెంటర్లలలో ఘనంగా జరిగింది. అహ్మద్‌నగర్ నుంచి బాబా ప్రేమికులు శ్రీ ఎల్.బి.థాడే, ఆయన సోదరులు, శ్రీ అన్నా ఖండాలే, శ్రీ మాణిక్ ఉబాలే, ఆయన బృందం నాగపూర్ నుంచి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.

బాబా సందేశాలపై శ్రీ అన్నా ఖండాలే, శ్రీ ఎల్.బి.థాడే ప్రసంగించారు. శ్రీ మాణిక్ ఉబాలే. తన కుమార్తె అహింసతో కల్సి చక్కని బాబా భజనలు, కవ్వాలీలు, ఘజల్సు ఆలాపించారు. శ్రీ థాడే, శ్రీ ఖండాలే అవతారుని ప్రేమ, జీవన రహస్యాలు, అనేక దృష్టాంతాలను ఉదంతాలను ఉటంకిస్తూ తమ అద్భుత వాక్పటిమతో చక్కగా ప్రసంగించారు. ఎన్నో తెలియని విషయాలను ప్రస్తావించారు. మెహెర్‌బాబా మహత్యాలు ప్రదర్శించరు – అనే అంశంపై శ్రీ థాడే సాధికారకంగా ప్రసంగించారు.

ఆధ్యాత్మికత అంటే ఏమిటి? అనే అంశంపై శ్రీ ఖండాలే మాట్లాడారు. ఆధ్యాత్మికత అంటే సర్దుకుపోవు లక్షణాలను అలవరచుకోవడమేనని సూక్ష్మంగా ఆయన వివరించారు. దీన్నే **స్థితప్రజ్ఞత** అలవరుచుకోవడం అని సోదాహరణంగా చెప్పారు. స్థిత ప్రజ్ఞతను ఇంగ్లీషులో **Poise** అని అంటారు. ఈ విషయంలో బాబా ఏమన్నారు ?

What is Poise? That state of mind where nothing excites you, nothing upsets you; then only can you helps others, then only can you make others happy. **That Means Love.** Thinking Not of Yourself but of Others. (from Gift of Love, Sayings & Messages of Meher Baba, Page 17). ఇదే ఆధ్యాత్మిక అని మెహెర్‌బాబా సందేశాన్ని ఖంఢాలే చక్కగా వివరించారు. ఇంకా ఏమన్నారు. What is spitituality? Poise, perfect poise. Make the most of every situation. He who upsets No one is a good man.He who is upset by No one is a God- Man- **ఇదీ అవతారుని ఉవాచ** అని అఖండాలే వివరంగా తెలిపారు. Mind stopped is God. Mind working is man. Mind slowed down is **mast**. Mind working fast is mad – మనస్సుని నియంత్రించాలని అవతారుడు హితవు చెప్పారని శ్రీ ఖండాలే పేర్కొన్నారు.

జూబ్లీ సెంటర్‌లో సెప్టెంబరు 12, ఆదివారంనాడు శ్రీ ఎల్.బి.థాడే ప్రసంగిస్తూ బాబాతో వున్న మండలి సభ్యులు గుస్తాద్‌జీ, ఆదీ.కె.ఇరానీ, సదాశివ పటేల్, అబ్దుల్





ఘనీ, కాక్ సాహెబ్, తదితరుల గురించి ప్రసంగించారు. వారు బాబా సేవలో తరించిన వైనం శ్రీ థాడే వివరించారు.

ముఖ్యంగా గుస్తాద్‌జీ గురించి ప్రసంగిస్తూ శ్రీథాడే ఆయన తొలుతగా షిరిడిసాయి సంస్థానంలో ఉండే వారన్నారు. మెహెర్‌బాబాను **'ఓ పర్వద్విగార్'** అని సాయి సంభోదనను తన చెవులారా వినిన ధన్యుడు శ్రీ గుస్తాద్‌జీ అని థాడే అన్నారు. ఆ తర్వాత గుస్తాద్‌జీ ఉపాసనీ మహారాజ్ సేవలో వున్నారని, మహారాజ్ ఆదేశాల మేరకు మెహెర్‌బాబా మండలిలో ఆయన చేరారని, బాబా ఆదేశాల ప్రకారం గుస్తాద్‌జీ బాబాతో పాటు కఠిన మౌనం పాటించారని శ్రీ థాడే చెప్పారు.

ఒక సందర్భంలో ఓ ప్రఖ్యాత డాక్టరు గుస్తాద్‌జీని వుద్దేశించి, కొన్ని సంవత్సరాలపాటు మాట్లాడకుండా మౌనం పాటించడం వల్ల చివరాఖరకు మూగవారు అవుతారని, శాస్త్రీయంగా ఆ వైద్యుడు విశ్లేషించాడు. ఈ మాటలు ఆలకించిన అవతారుడు, గుస్తాద్‌జీని ఉద్దేశించి, బిగ్గరగా అవతార్ మెహెర్‌బాబాకీ జై అని కేక వేయమని ఆదేశించగానే, హైదరాబాద్ సెంటర్‌లోని సదానంద్ మాదిరి బిగ్గరగా **అవతార్ మెహెర్‌బాబాకీ జై** అని గుస్తాద్‌జీ జయ జయ ధ్వానాలు చేసి– ఆ వైద్యుడ్ని ఆశ్చర్య పరిచాడని శ్రీథాడే అన్నారు.

శ్రీ థాడే మస్తిష్కం నిండా మెహెర్‌బాబాకి సంబందించిన ఎన్ని విషయాలో ... ...

బాబాతో వారి పరిచయం 1940వ దశకం నుండీను. మెహెర్‌బాబా వారి ఇంటి ఇలవేల్పు– వారి యావత్తు కుటుంబ సభ్యులు బాబా సేవకు అంకితమయ్యారు. పూనేలోని థాడే వారింటికి మెహెర్‌బాబా రెండు దఫాలు సందర్శించారు. శ్రీ ఖండాలే, శ్రీ థాడేలు అలుపు సొలుపు లేకుండా అనర్గళంగా ఎన్ని గంటలసేపయినా అవకాశం ఇస్తే– మాటలకోసం తడుముకోకుండా మాట్లాడగలరు. కొన్ని దశాబ్దాల పాటు వారికి బాబాతో సన్నిహిత సంబంధం వుంది. వారి మాటల్ని కాగితాలపై రాయబూనితే, పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది. ఎలాంటి నియమాలు, ఆంక్షలు లేకుండా వారిని బాబా విషయాలపై ప్రసంగించాలని బాబా ప్రేమికులు కోరుకోవాలి. వారు హిందీలో మాట్లాడినా భాషలో కోమలత్వం, ఉచ్చారణలో విశేష స్పష్టత వుంది.

సెప్టెంబరు 12 సాయంత్రం గోధూళి వేళ ముఖ్య అతిథులు ధుని వెలిగించారు. కార్యక్రమాన్ని శ్రీ బి.రామక్రిష్ణయ్య నిర్వహించారు. చిన్నారి మెహెర్‌నిధి భజన గీతాలు ఆలాపించింది. ఈ కార్యక్రమ ఏర్పాటుకు శ్రీ నోరి మెహెర్ చంద్ చొరవ చూపారు. హైదరాబాద్ సెంటర్ ప్రేమికులు చాలా మంది శ్రీ నోరికి సహకరించారు. చక్కని కార్యక్రమం ఆద్యంతం కదు రమ్యంగా కొనసాగి మధుర జ్ఞాపకాలను కొన్ని రోజులపాటు గుర్తుంచుకునేలా చేశింది.

# కోనసీమ

12.9.2010 రెండవ ఆదివారము మెహెర్‌స్థాన్ కొవ్వూరులో 124వ సహవాస్ కార్యక్రమము అవతార్ మెహెర్‌బాబా కోనసీమలోగల అవతార్ మెహెర్‌బాబా ఐ.పోలవరం, అమలాపురం, మల్కిపురం సెంటర్లవారి సహకారముతో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## విశాఖలో సహవాస్

ప్రతి నెలా ఒక ఆదివారం, విశాఖపట్నం శివారులో ఉన్న ఒక గ్రామంలో సహవాస్‌ను ఏర్పాటు చేయడం ఆనవాయితి. ఆగస్టు నెలలో కాపు తుంగ్లామ్ అనే గ్రామంలో సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7.30 వరకు గ్రామ సహవాస్ జరిగింది. ముందుగా గంటసేపు బాబా నామాన్ని గానం చేస్తూ, కరపత్రాలను పంచుతూ, ప్లైకార్డులతో గ్రామంలో ఊరేగింపు జరిగింది. అనంతరం, బాబా సంకీర్తన, వెంకట్రావు గారి ఉపన్యాసం. బాబా ఫిల్మ్ ప్రదర్శించడమైనది. ఆ విధంగా గ్రామంలో కొత్తవారికి బాబాను పరిచయం చేసారు. విశాఖ బాబా ప్రేమికులు పాటు పలువురు కొత్త వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ***- హరి మెహెర్, విశాఖ***

# మా అభిప్రాయం

2011 నుండి మెహెర్‌బాబా మాస పత్రిక వార్షిక సభ్యత్వాన్ని రూ.125/- గా పెంచగలరు. అలాగే, పత్రికలో క్రొత్త శీర్షిక **లెటర్స్ టు ది ఎడిటర్** కోసం ఒక పేజి కేటాయిస్తే పాఠకులు తమ అభిప్రాయాలు తెలిపే వీలుంటుంది. ఇది ఒక సూచన మాత్రమే.

అహంభావ రహితుడు మహా మౌనధారి, దివ్యజ్ఞాన సంపన్నుడు ప్రేమసాగరుడు

అవతార్ మెహెర్‌బాబాని నేను స్మరింతును, నా హృదిలో నిత్యము నా ముక్తి సాధనకు" **-కీ॥శే॥ శ్రీ గుమ్మలూరి లక్ష్మీనృసింహ శర్మ,**

**-దేవరాజు ఆనందరావు, సికింద్రాబాద్.**

## నిర్యాణం

శ్రీ రామచంద్రరావు గారి భార్య శ్రీమతి రాఘవరపు సూర్యావతి (67)చింతల్,

హైదరాబాద్ 13.9.2010 మధ్యాహ్నం 12 గంటలకు బాబాలో ఐక్యమయ్యారు.





# మెహెర్‌బాబా ఆణిముత్యాలు

# MEHER BABA PEARLS

మెహెర్‌బాబా సందేశాలు, ప్రవచనములు, వివరణలు ఎన్నో గ్రంథాలద్వారా ఇది వరకే ప్రచురించబడినవి. కాని అందరి ప్రేమికులకు ఇట్టి అమూల్య గ్రంథాలు అందుబాటులో వున్నా చదవటానికి సాధ్యపడదు. కాబట్టి కొన్ని ముఖ్య ఘటనలను, సందేశాలను, ప్రవచనములను ఒకచోట చేర్చి మెహెర్‌బాబా ఆణిముత్యాలుగా సంకలనము చేయబడినది.

ఆసక్తి గల ప్రేమికులు, మరియు సెంటరు అధ్యక్ష, కార్యదర్శులు ముందుగా ఒక పోస్టు కార్డుపై పూర్తి చిరునామా వ్రాసి పంపినట్లయితే పోస్టు ద్వారా ఉచితముగా ఈ సంకలనము పంపబడును. ముఖ్యము "బాబా నవజీవనయాత్ర" ఈ సంకలనములో స్పెషల్. ***- బి. క్రిష్ణయ్య, హైదరాబాద్..040 - 27897163., 9908210580***

## విరాళాలు

మెహెర్‌బాబా పుస్తక ప్రచురణ సహాయార్థం విరాళాలు అందుకుంటారా? అని జమ్మలమడుగు, కడప జిల్లాకు చెందిన శ్రీ గౌరు వెంకట సుబ్బారెడ్డి ఇటీవల ఫోన్‌లో అడిగారు.

స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వస్తే మెహెర్‌బాబా పత్రిక విరాళాలు స్వీకరిస్తుందని, ప్రత్యేకంగా ఎవరినుండీ ఏమీ ఆశించమని, మేం వారికి జవాబిచ్చాం. పాఠకులందరికీ మా జవాబు ఇదే.

హైదరాబాద్‌లోని యువ బాబా ప్రేమికులు, నెలసరి జీతంలో నుండి రూ.500/- ప్రతినెలా ఇస్తున్నారు. అలాగే డా॥ రామనాథం, హైదరాబాద్ రెండువేల రూపాయలు (ఇద్దరికి ప్రతి నెలా మెహెర్‌బాబా పత్రిక పంపమన్నారు.), శ్రీ గౌరు వెంకట సుబ్బారెడ్డి, జె.రామిరెడ్డి గ్రామం కడప ఒక వెయ్యి రూపాయలు పత్రికా నిర్వహణకై ప్రేమతో పంపారు. అందరికీ కృతజ్ఞతలు -జైబాబా.

## విజయనగరంలో ఏకనామం

విజయనగరం సెంటర్‌లో మెహెర్‌బాబా ఏకనామం ఆగస్టు 15న నిర్వహించినట్లు శ్రీ సి.వై. చింతామణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర బాబా సెంటర్‌ల బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

ఈ సంగతి అక్కడితో వదలివేద్దాం. బాబా చేసిన పనికి భౌతికంగా ఉన్న విషయాలు అట్టే ముఖ్యం కాదు కనుక, జబ్బల్‌పూర్ ఆశ్రమం గురించిన ఒక ప్రధానమైన సంగతి ఏమిటంటే– ఒక మహమ్మదు తప్ప– ఇతడు బాబా జబ్బల్‌పూర్‌లో ఉన్నన్నాళ్ళు అక్కడే ఉన్నాడనుకోండి– మిగతా వాళ్ళెవరూ కూడా ఆశ్రమంలో ఒక రోజు, రెండు రోజులకంటే ఎక్కువ ఉండకుండా పంపి వేయబడుచుండిరి. అందుకనే అనుకుంటా ఈ ఆశ్రమంలో జరిగిన ముఖ్యమైన సంగతులేవీ జ్ఞాపకానికి రావడం కష్టంగా వుంది.

నిత్య కార్యక్రమం బాబా ప్రత్యేక మస్తుఆశ్రమాలలో ఉన్నట్టుగానే ఇక్కడ కూడా ఉన్నది. కొత్తమస్తులు వచ్చినపుడు మాసిన తలలతోటి గడ్డాలతోటి రావడం, వాళ్ళురాగానే తలవెంట్రుకలు గడ్డాలు దగ్గరగా కత్తిరించడం, శుభ్రంగా స్నానం చేయించగనే ఒక కొత్త కఫ్నీ (బురకా) తొడిగించడం మామూలు. తరువాత బాబా స్వయంగా తన చేతులతో తినిపించి మౌనగా వారితో కూర్చుంటారు. ఈ కొత్త గావచ్చిన వాళ్ళేగాక అంతకు ముందు నుంచీ ఆశ్రమంలో నివాసం ఉన్న మస్తులను వబా ప్రతిరోజూ స్నానం చేయిస్తూ ఉండేవారు. అందులో పాతవాడు ప్రీతిపాత్రుడు అయిన మహమ్మదు ఎక్కువసేపు బాబాతో వుండేవాడు.

ఆశ్రమానికి తీసుకొని రాబడిన మస్తులందరిలోకీ ముచ్చటైనవాడు బహుశా ఎల్లిచ్ పూరునుండి వచ్చి గులాబ్ బాబా అట చెప్పవచ్చును. రాజుగారి పటాలం తీసుకొచ్చిన అడవి గుఱ్ఱంలాగా ఆరవ భూమికకు చెందిన ఈ ప్రముఖుడు చాలా అల్లరి చేస్తూ అయిష్టత కనపర్చేవాడు.

బాబా తమ్ములలో ఒకడగు జాల్‌బాయి. కాకా ఇద్దరూ ఎల్లిచ్ పూరుకు 8 మైళ్ళ దూరంలో కరంజగామ్‌లో ఉంటూన్న గులాబ్ బాబావద్దకు పెళ్ళినపుడు అతడు 35–40 సంవత్సరాల వయసువాడిలా కనుపించెను. జాల్. కాకాలు ఆతడున్న యింటిలో ప్రవేశించే సరికి గులాబ్ బాబా చుట్టూ పాతిక ముప్పై మంది కూర్చుని ఉన్నారు. గులాబ్ బాబా అంటే అక్కడ అందరికి గౌరవం మూలాన్ని అతని దర్శనం కోసం చాలామంది వస్తూండేవారు. వీళ్లు లోపల అడుగు పెట్టగానే అక్కడన్నున వాళ్ళతో గులాబ్ బాబా "నిన్న మీకు చెప్పలేదూ, రేపు నాకోసం యిద్దరు వస్తారనీ, అదిగోవచ్చేరు చూడండి" అని జాల్ కాకాలకేసి చూపించేడు. అసమూహంలోంచి దారి చేసుకుంటు వారిద్దిరు గులాబ్ బాబాకి దగ్గరగావచ్చి కూర్చున్నారు. అప్పుడు గులాబ్ బాబా "దివ్యత్వముతో కూడిన రంగులు నాకు నాకు వేద్దామనుకుంటున్నాడు. అవేమీ నాకు వద్దు" అన్నాడు. ఎవరి సాంగత్యం వలన ఆధ్యాత్మికంగా తాను పురోగమించనున్నాడో





ఆ బాబా గురించే ఇతడంటున్నాడని కాకా గ్రహించేడు. గౌరవసూచకంగా గులాబ్‌బాబా పాదాలు వత్తుచూ కాకా "మెహెర్‌బాబా" అని ఉచ్చరించేడు. గులాబ్ బాబా అప్పుడు "నన్ను పట్టేసుకొన్నాడు కాని నాకు వెళ్ళాలనిలేదు. నన్ను గొప్ప గృహారామానికి (భగవంతుని వద్దకు) పంపాలని చూస్తున్నాడు కాని అక్కడికి నేను వెళ్ళదలుచుకోలేదు" అన్నాడు.

భగవంతుని సన్నిధానానికి వెళ్ళుటకు కనపరిచే అయిష్టత గురించి ఇక్కడ కొంచెం ప్రస్తావిస్తాను. మార్గంలో ఉన్న సాధకుడు గురించి బాబా ఒక ఉపమానం చెపుతూ ఉండేవారు. మార్గము మూడు మెట్లుగల ఒక యింటితో పోల్చవచ్చును. మూడు మెట్లు మొదటి మూడు భూమికలు. తరువాత సింహాద్వారం వద్ద ఒక మెట్టు ఉన్నది. అదే నాల్గవ భూమిక. ఇది చాలా అపాయకరము. వికారము అయిన స్థలం. యాత్రికుడు ఇక్కడ జాగ్రత్తగా నిలబడ లేకపోతే క్రిందికి పడిపోగలడు. ఇక్కడ నుంచి ద్వారం దాటి లోపల అడుగుపెట్టి గలిగితే ఇంక భయంలేదు. లోపల సురక్షితముగాను చదునుగాను ఉంటుంది. ఆయింటి లోని నేల, అదే అయిదవ భూమిక, తిన్నగా నడచివెళితే ఆ యింటి చివర మూసిన తలుపు దగ్గరకు వెళ్ళును, ఆ తలుపు వెనుక నిలబడినచో తన లలాటమునుండి ఒక దృశ్యమును చూడగలడు. ఆ తలుపులు తీసినచో కనబడేది అదే, అప్పుడే భగవత్సాక్షాత్కారము కలుగుతుంది. అది ఆరవ భూమిక, భగవద్దర్శన మయినంత చక్కగానూ తనకూ భగవంతునికి మధ్య ఒక లోతయిన లోయ కూడా చూస్తాడు. అది తననూ భగవంతునీ వేరుచేస్తూ కనిపిస్తుంది. ఈ ఆగాధం ఎలా దాటాలో అతనికి తెలియదు. ఈ స్థితిలోనే ఒక పరిపూర్ణ సద్గురువు యొక్క సహాయం అవసరం, ఈ గండం దాటించడానికి ఇదివరకు కలిగిన అడ్డంకులన్నీ ఒక యెత్తు. ఇది ఒక్కటీ ఒక యెత్తు. వాటన్నిటికంటే ఇది పెద్దది.

గులాబ్ బాబా కథలోకి వద్దాము. కాకా మళ్ళీ "మెహెర్ బాబా" అనే పేరు ఉచ్చరించి రెండు చేతులతోను మెల్లగా గులాబ్ బాబాని పట్టుకున్నాడు. గులాబ్ బాబా వెంటనే నిలబడి కాకా, జాల్ భాయిలతో ఇంటి బయటకి నడువగానే అతనిని వారు బస్‌స్టాండ్ తీసికెళ్ళెరు. ఇటార్సీకి వెళ్ళె మొదటి బస్సు ఎక్కేరు వారు ముగ్గురూను. అది ఉత్తరంగా వందమైళ్ళదూరంలోవుంది. అక్కడక్కడ ఆగుతూ వుంది బస్సు. ఇండియాలో బస్సులు ఊరుగాని ఊళ్లో ఆగుతూంటాయి. డ్రైవరుకి అక్కడ ఎవరయినా స్నేహితులుంటే సరి. ఆలాగే ఒక ఊళ్ళో బస్సు అర గంట ఆగేసరికి గులాబ్ బాబాను గౌరవంతో ఎరిగున్న ఒక మహమ్మదీయుడు తన యింటికి భోజనానికి రమ్మని బ్రతిమాలేడు. గులాబ్ బాబా రాను పొమ్మనాడు. పైగా తిట్టాడు కూడాను అతడిని. అపుడు కాకా మూడు లడ్డూలు కొని పట్టు కొచ్చేడు. అందులో ఒకటి మాత్రం సగం తిని మిగిలినవి కాకాకి జాల్‌కి యిచ్చేడు గులాబ్ బాబా.

# జీవిత సభ్యత్వం

## 2010 జూలై- ఆగస్టు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
| 1. | సెప్టెంబరు 10 | డా॥ రామనాథం, హైదరాబాద్ | రు. 2000.00 |
| 2. | సెప్టెంబరు 10 | డా॥ సుబ్రహ్మణ్యం, విజయవాడ | రు. 500.00 |
| 3. | సెప్టెంబరు 10 | ఎన్. రమేష్, వరంగల్లు | రు. 500.00 |
| 4. | సెప్టెంబరు 10 | గౌరు వెంకట సబ్బారెడ్డి, కడప | రు. 1000.00 |
| 5. | సెప్టెంబరు 10 | డి.వి.నరసింహారావు, సత్తెనపల్లి | రు. 1000.00 |
| 6. | సెప్టెంబరు 10 | మెహెర్ ఈసా బాలగోపాల్, చెన్నై. | రు. 1000.00 |
| 7. | సెప్టెంబరు 10 | అవతార్ మెహెర్‌బాబా విజయవాడ కేంద్రం | 1000.00 |
| 8. | సెప్టెంబరు 10 | శ్రీ చిరంజీవి, లోతుకుంట, సికింద్రాబాద్ | రు. 500 00 |
| 9. | సెప్టెంబరు 10 | శ్రీ మురళీ కృష్ణ, హైదరాబాద్. | రు. 500 00 |
| | | **మొత్తం** | **రు. 8000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/-

5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వద్విగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట వున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.